Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 7 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జానారెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 6: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి జానారెడ్డి ఇంటికి గు రువారం సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. అరగంటకు పైగా జానారెడ్డితో సీఎం వివిధ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్సీ ఫలితాలు, క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్యసలహా దారుగా నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు, సూచనలు అందిస్తానని బుధవారం జానారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో వీరి భేటీపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి.

## త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

**బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం బయటపడింది**

**ఎమ్మెల్సీ ఎన్నికలు మా పాలనకు రెఫరెండం కాదు: మంత్రి**




**హైదరాబాద్, మార్చి 6:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయని, బీఆర్‌ఎస్ క్యాడర్ అంతా బీజేపీకి సపోర్ట్ చేసిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండుపార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మె ల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్‌బాబు కౌంట ర్ ఇచ్చారు. గురువారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, పీసీసీ అధికార ప్రతిని ధి కొనగాల మహేశ్ తదితరులతో కలిసి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. 'మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్‌ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా..? త్వరలో మరో పండ గ వస్తుంది. అప్పుడు మేము బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలో గెలిచిందా..?' అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. తనకు పార్టీ మద్దతు ఉందని బీఆర్‌ఎస్ నేత రవీందర్‌సింగ్ ప్రచారం చేశారని, పరోక్షంగా రవీందర్ సింగ్‌ను బీఆర్‌ఎస్ బలపరిస్తే ఆ పార్టీ శక్తి అం తేనా..? అని ఎద్దేవా చేశారు. రవీందర్‌సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయన వ్యక్తిగతమంటున్న బీఆర్‌ఎస్ నాయకులు.. మీ పార్టీ ఓట్లు ఎవరికి పడ్డా యో చెప్పాలన్నారు. బలహీనవర్గాలపై నిజంగా బీఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ అభ్యర్థిని ఎందుకు పోటీకి దింపలేదని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ఓటమిపై సమీక్షించుకుంటామని, తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకుని సవరించుకుంటామని, కాంగ్రెస్‌పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని, అందువల్లే మా అభ్యర్థికి అన్ని ఓట్లు వచ్చాయని చెప్పారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అనే మాట తాము ఎక్కడా చెప్పలేదని మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. బీజేపీ గెలుపు అనైతికమని, చెల్లని ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిందని, ఇది దురదృష్టకరమన్నారు.

**ఆ పార్టీల పతనానికి మొదటి అడుగు**

బీజేపీ, బీఆర్‌ఎస్ కలవడమనేదే వాళ్ల పార్టీల పతనానికి మొదటి అడుగు అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఈ రెండు పార్టీల మధ్య బంధాన్ని పదిలపర్చుకోవడానికి - మిగతా 2వ పేజీలో



# వర్గీకరణపై చట్టం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా ముసాయిదా బిల్లుకు మెరుగులు
- కొత్తగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్
- రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం..
- 6 గంటలపాటు సాగిన భేటీ
- 30వేల ఎకరాల్లో.. నాగార్జునసాగర్ రహదారి
- మధ్యఫ్యూచర్ సిటీ.. ప్రత్యేకంగా 90 పోస్టులు
- మేలో మిస్‌వరల్డ్ పోటీలు
- డీలిమిటేషన్‌లో దక్షిణాదికి నష్టం
- జరగకుండా ఢిల్లీకి అఖిలపక్షం
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 6:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్ష తన సచివాలయంలో ఆరు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకర ణతో పాటు బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు ఆమోదం తెలిపిన క్యాబినెట్ ఈ నెల 12 నుంచి 27 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకురావాలని నిర్ణయించింది. రెవెన్యూ శాఖ లో కూడా ఉద్యోగాల భర్తీతో పాటు భూ భారతి చట్టాన్ని ఉగాది పండుగ నుంచి అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం జరుగుతోందని, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు మంత్రివర్గంలో ఆమోదం తెలిపిందన్నారు. వర్గీకరణ అమలు విషయంలో న్యాయపరమైన చిక్కులు రాకుం డా, న్యాయ నిపుణులతో సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు. వర్గీకరణకు న్యాయ పరమైన చిక్కులు రాకుండా.. షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఎలాంటి మార్పులు లేకుండానే అసెంబ్లీలో చట్టం చేయనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులతో పాటు 10,950 గ్రామాలకు క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారులు, కొత్త డివిజన్లు, మండలాలకు 217 పోస్టులు మం జూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. హెచ్‌ఎండీఏను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు పొంగులేటి తెలిపారు. 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామాల్లో హెచ్‌ఎండీఏ విస్తరించనున్నట్లు చెప్పారు. ఈ విస్తరణలో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్‌ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయని పేర్కొన్నారు. మహిళల భద్రత కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకం కింద కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గ్రామీ ణం, అర్బన్ ఏరియాల్లో ఉన్న మహిళా సంఘాలను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలని నిర్ణయించామన్నారు. మహిళా సంఘాల్లో సభ్యుల వయోపరిమితి 60 ఏళ్లు నుంచి 65 ఏళ్లకు పెంచామని, సంఘా ల్లో చేరే మహిళల వయసును 18నుంచి 15 ఏళ్లకు కుదించినట్లు తెలిపారు. టీటీడీ తరహాలో యాదిగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు ఏర్పాటుకు ఎండోమెంట్ యాక్ట్ సవరణ తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 27 ప్రాంతాల్లో టూరిస్ట్ ప్లేస్‌లను అభివృద్ధి చేసేందుకు టూరిస్ట్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. 2025 నుంచి 2030 వరకు ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ కేంద్రంగా మేలో జరిగే ప్రపంచ మహిళల అందాల పోటీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ పోటీల్లో దాదాపు 140 దేశాల నుంచి అతిథులు పాల్గొంటారని, వారికి భద్రతతో పాటు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, అందుకు అసెంబ్లీలో వేర్వేరు బిల్లులు పెట్టాలని నిర్ణయించారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ..**

నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే వరకు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందుకు 90 పోస్టులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్ఆర్ వరకు అర్బన్ తెలంగాణగా, మిగతా ప్రాంతమంతా రూరల్ తెలంగాణగా నిర్ణయించినట్లు తెలిపారు. ట్రిపుల్ఆర్‌కు రెండు కిలోమీటర్లు బఫర్‌తో ఫ్యూచర్ సిటీగా మార్చినట్లు చెప్పారు. పార్లమెంట్ నియోజక వర్గాల - మిగతా 2వ పేజీలో

## విదేశీ విద్యా స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**బకాయిల పెండింగ్‌తో విదేశాల్లో విద్యార్థుల అవస్థలు**

**కాంగ్రెస్ పాలనలో నీరుగారిన పథకం: హరీశ్‌రావు**



**హైదరాబాద్, మార్చి 6:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణాలకు చెందిన నిరుపేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసిం చాలనే సంకల్పంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ప్రారంభించిందని, తద్వారా ఎంతో మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్కాలర్‌షిప్స్ నిలిచిపోవడంతో వారు అక్కడ ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని మంత్రి హరీశ్‌రావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్కార్ వెంటనే స్పందించి పథకానికి సం బంధించిన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌ను తాము గత అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తా మని, అందుకు మంత్రి సీతక్క సమాధానమిస్తూ.. 'విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విష యం మా దృష్టికి రాలే దు. బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉంది' అని సమాధా నమిచ్చారని గుర్తుచేశారు. అయినపప్పటికీ ఇప్పటివరకు పైసా కూడా విదిల్చలేదని హరీశ్‌రావు మండిపడ్డారు.



## అన్నీ గాలిమాటలే

- ముఖ్యమంత్రిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపాటు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీది తిరుగులేని విజయం
- ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైంది
- ఇకపై 'సేవ్ తెలంగాణ, సపోర్ట్ బీజేపీ' మా నినాదమని వెల్లడి

**హైదరాబాద్, మార్చి 6:** తెలంగాణలో బీజేపీది తిరుగు లేని విజయమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా, పాలనలో ఏ మాత్రం మార్పులేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజ లకు ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటివరకు నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నీ గాలి మాటలు మాట్లాడుతు న్నారని ఆయన మండిపడ్డారు. గురువారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడు తూ. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంతిని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడినంత మా త్రాన ఎవరూ నమ్మడం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏ స్థాయిలో ప్రజా వ్యతిరేకత ఉందో ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లమైందదన్నారు. సీఎం స్థాయిలో ఉండి దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదన్నారు. బీజేపీకి ప్రజలు ఇచ్చిన విజయంతో తమకు బాధ్యత మరింత పెరిగిందని కిషన్‌రెడ్డి అన్నారు. ఇక నుంచి తాము 'సేవ్ తెలంగాణ, సపోర్ట్ బీజేపీ' నినాదంతో ముందుకెళ్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో - మిగతా 2వ పేజీలో

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

**లగచర్ల, హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ**

**ప్రభుత్వానికి నోటీసులు.. 7కు విచారణ వాయిదా**



**హైదరాబాద్, మార్చి 6:** వికారాబాద్ జిల్లాలో మల్టీ పర్ప స్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీచేసిన రెండు భూసేకరణ నోటిఫికేషన్ల అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ వ్యవహారంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీచేసింది. విచారణను ఏప్రిల్ 7కి వాయిదా వేస్తూ జస్టిస్ జే శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో 110.32 ఎకరాలు, హకీంపేటలో 351.10 ఎకరాల చొప్పున భూసేక రణకు 2024 నవంబర్‌లో ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీచేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లను గురువారం హైకోర్టు విచారించింది. తదుపరి విచారణ వరకు భూసేకరణ నోటిఫికేషన్ల అమలును నిలిపివేయాలని, ఈ వ్యవహారంలో ముందుకు వెళ్లరాదని అధికారు లను ఆదేశిం చింది. కౌంటర్లు దాఖలు చేయాలని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 7 మార్చి, 2025

# వర్గీకరణపై చట్టం

(మొదటి పేజీ తరువాయి)

పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి అఖిలక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు. జనాభా మేరకు ఎంపీ సీట్లు పునర్విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయని, దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గుతాయన్నారు.

**మరికొన్ని నిర్ణయాలు..**

- గందమల్ల రిజర్వాయర్ కెపాసిటీని 4.28 టీఎంసీల నుంచి 1.41 టీఎంసీలకు తగ్గించాలని నిర్ణయం
- శంషాబాద్ మండలం పెద్ద గొల్కొండ సమీపంలో రాయికుంట గ్రామంలో 5.15 ఎకరాల భూమిని 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదం
- పారాలింపిక్స్ 2024 కాంస్య పతక విజేత దీప్తిజీవాంజీకి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు ఆమోదం
- తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ పరిధిలో 330 రెగ్యులర్ పోస్టులు, 165 అవుట్‌సోర్సింగ్‌తో కలిపి మొత్తం 495 పోస్టులకు ఆమోదం.ఢ

## ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తాం

### సీఎం రేవంత్‌ను కలిసిన టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 6:** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తాము సహకరిస్తామని నూతన టీచర్ ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం అనంతరం శ్రీపాల్ రెడ్డి గురువారం సీఎం రేవంత్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా గెలిచిన శ్రీపాల్‌రెడ్డిని రేవంత్ శాలు వాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్ష న్ విధానాన్ని వర్తింపచేయాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరగా.. సీఎం అందుకు అంగీ కరించినట్లు శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సీఎంను కలిసిన వారిలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పుల్గం దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి, మా జీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ ఉన్నారు.

## త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాలా శ్రమించారని ఎద్దేవా వేశారు. తమకు ఎన్నికల్లో గెలవడమే ముఖ్యమైతే మిగతా పనులను పక్కనపెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకే వెళ్లేవాళ్లమని, కానీ కులగణన ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతో ఉన్నాం కాబట్టే ఆలస్యమైందని తెలిపారు. పట్టభద్రులతో పాటు రాష్ట్రంలోని యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న దన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, వికారాబాద్ జిల్లా కలెక్టర్, లగచర్ల ఆర్డీవో, దుద్యాల తహసిల్దార్, టీఎస్ఐఐసీలకు నోటీసులు ఇచ్చింది. మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కోసం హకీంపేటలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను కుమ్మరి శివకుమార్, లగచర్లలో భూసేకరణ నోటిఫికేషన్‌ను పీ గోపాల్ నాయక్ మరో 15 మంది రైతులు హైకోర్టులో సవాలు చేశారు. వారి తరఫున సీనియర్ అడ్వొకేట్లు బీఎస్ ప్రసాద్, వీ రఘునాథ్ వాదిస్తూ, పారిశ్రామికవాడ నిమిత్తం ప్రభుత్వం 1,177 ఎకరాలకు పైగా భూసేకరణ చేపట్టాలని రాష్ట్రం నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు 1,177 ఎకరాల్లో 534 ఎకరాలు ప్రభుత్వానికి చెందినవని మిగతా లగచర్లలో 110 ఎకరాలు, హకీంపేటలో 351 ఎకరాలు సేకరించడానికి నోటిఫికేషన్లు జారీచేసిందన్నారు. ఇండస్ట్రియల్ పార్కుకు ఎంత భూమి అవస రం, ఎందుకు ఆ పార్కు ఏర్పాటు చేస్తున్నారు, దాని లక్ష్యం ఏమిటీ, అందులో ప్రజావసరం ఏముంది.. వంటి వివరాలు లేకుండానే నోటిఫికేషన్ ఇవ్వడం చెల్లదన్నారు. ఇలా నోటిఫికేషన్ ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని, చట్ట విరుద్ధమని చెప్పారు. సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ మొదలైనవి నిర్ణయించకుండా భూసేకరణ ప్రక్రియ చేపట్టడం చెల్లదన్నారు. రైతులకు జీవనాధారం ఈ భూములేనన్నారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భూసేకరణ ప్రక్రియ ఉందన్నారు. వెంటనే ఆ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, రైతులకు తగిన పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. ఒక్కో ఎకరానికి రూ. 20 లక్షల పరిహారంతోపాటు 150 గజా ల ఇంటి జాగా, ఇందిరమ్మ పథకం కిం ద ఇంటి నిర్మాణ సాయం, అర్హులకు ఉద్యోగ కల్పన వంటి చర్యలు తీసుకున్న ట్లు చెప్పారు. ఇందుకు ఎక్కువ మంది రైతులు ఆమోదం చెప్పారన్నారు. వాదనల తర్వాత న్యాయమూర్తి ప్రతివాదుల కు నోటీసులు జారీ చేశారు. విచారణను ఏప్రిల్ 7కు వాయిదా వేశారు. అప్పటి వరకు నోటిఫికేషన్ నిలిపివేత ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## అన్నీ గాలిమాటలే

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని కిషన్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఇకనైనా తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాకపోతే పరిస్థితులు దయనీయంగా మారే అవకాశం ఉందని అన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదానికి 10 నెలలుపడితే.. మూడు నెలల్లో కేంద్ర మంత్రివర్గం ఎట్లా ఆమోదిస్తుందో రేవంత్‌రెడ్డి చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మతపరమైన రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలుపుతామనే మాటకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండింటిని కైవసం చేసుకున్నామని.. తెలంగాణ యువత, టీచర్లు తమపై పూర్తి నమ్మకం ఉంచి తమ అభ్యర్థులను గెలిపించడం సంతోషదాయకమని కిషన్‌రెడ్డి అన్నారు. తాను మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే తెలంగాణకు కొత్త అధ్యక్షుడు వస్తారని.. ప్రస్తుతం తాను పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగానే కొనసాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఓటమికి కారణాలేమిటి?

**సమన్వయ లోపమే శాపం!**

**కమలం పార్టీకి ఉత్తర తెలంగాణ ఓటర్లు జై**

**టీచర్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీకే**

**కాంగ్రెస్ పుట్టి ముంచిన ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం**



**నెట్‌వర్క్, మార్చి 6:** నేతల మధ్య విభేదాలు.. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయలోపం అధికార కాంగ్రెస్ పార్టీని ఓటమి పాలు చేశాయి. పెద్దల సభ పోరులో ఆ పార్టీకి పరాభవం మిగిల్చాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీలోనే లేకపోవడం, బీజేపీకి క్యాడర్ అంతంతే ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే అన్న తరుణంలో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డి విజయంసాధించడం చర్చనీయాంశంగా మారింది. గత ఎడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీని ఓడించి, అనూహ్య విజయం సాధించి.. ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసిన కాంగ్రెస్, కేవలం ఏడాదిలోపే ఇంతటి పరాభవాన్ని ఎదుర్కోవడం ఆ పార్టీ శ్రేణులకే రుచించడం లేదు.

**అనుచరుల వెన్నుపోటు**

అటు ప్రచార సమయంలో పెద్ద ఎత్తున ఓట్లు తెచ్చిపెడతామని నమ్మించి డబ్బులు వసూలు చేసిన తన అనుచరులు చివరి నిమిషంలో గాలికి వదిలే యడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ఓడిపోయారని ప్రచారం జరుగుతోంది. అంతేకాక కొందరు కాంగ్రెస్ నాయకులు, అనుచరులు నరేందర్‌రెడ్డికి వెన్నుపోటు పొడిచినట్లు ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో నాయకుల మధ్య వర్గపోరు పార్టీకి తీరని నష్టంచేస్తున్నాయి. పార్టీలో చేరిన కొత్త నేతలకు ప్రాధాన్యం దక్కడం, దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశాలు ఇవ్వకపోవడం వంటి ఘటనలు కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమయ్యాయని ప్రచారం జరుగుతోంది.

**కరీంనగర్‌లో..**

- ప్రచారంలో పాల్గొన్న క్యాడర్‌ను ఏకతాటిపైకి తేవడంలో వైఫల్యం
- పార్టీకి క్యాడర్ ఉన్నా సమన్వయం లేకపోవడం
- కాంగ్రెస్ టికెట్ ఆశించి, బీఎస్పీ నుంచి పోటీచేసిన ప్రసన్న హరికృష్ణకు కొందరు బీసీ నేతలు, ఎమ్మెల్యేలు సహకరించడం
- కాంగ్రెస్ అభ్యర్థికి భారీగా వచ్చిన చెల్లని ఓట్లు

**జగిత్యాలో..**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల మధ్య సమన్వయ లోపం పార్టీ క్యాడర్ ఏ నాయకుని మాట వినాలో, ఎటు వైపు నడవాలో అర్థంకాని అయోమయ స్థితి

- ఆరు గ్యారెంటీల అమలులో ఆశావహులు ఎక్కువగా, లబ్ధిదారులు తక్కువ సంఖ్యలో ఉండటం
- డబ్బు పంపిణీలో జరిగిన ప్రచారంఆదిలాబాద్‌లో..
- ఆదిలాబాద్ జిల్లాలో పలువురు సీనియర్ నేతల సస్పెన్షన్ కొత్తగా చేరిన ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డి ఒంటెత్తు పోకడ
- అధిష్ఠానం అందించిన పార్టీ ఫండ్‌ను ఖర్చు చేయకపోవడం
- ఇతర జిల్లాల నుంచి వచ్చిన నేతల ఆధిపత్యం నిజామాబాద్‌లో..
- నరేందర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడం ఇష్టంలేని కొన్నివర్గాల సహాయ నిరాకరణ
- నరేందర్‌రెడ్డి ఓడినా కాంగ్రెస్‌కు నష్టం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్లు
- నియోజకవర్గ బాధ్యులు డబ్బులు దండుకొని ముఖంచాటేయడం కామారెడ్డిలో..
- ముఖ్య నాయకులు, ద్వితీయశ్రేణి నాయకుల మధ్య డబ్బుల పంపిణీలో భేదాభిప్రాయాలు
- గ్రామీణస్థాయి వరకు చేరని ప్రచారం
- అధికార పార్టీ కావడంతో క్యాడర్‌పై అతి విశ్వాసం సంగారెడ్డిలో..
- క్షేత్రస్థాయిలో అభ్యర్థి ప్రచారానికి వెళ్లకపోవడం
- జిల్లాలో సభలు, సమావేశాలు పెట్టకపోవడం
- శ్రేణులను సమన్వయ పర్చడంలో స్థానిక మంత్రి వైఫల్యం
- నేతల మధ్య సమన్వయం లోపంతోనే పార్టీకి నష్టం

కొత్త, పాత నేతల మధ్య నెలకొన్న సమన్వయం లోపంతోనే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయంసాధించడమే ఇందుకు నిదర్శనం. నాయకులు స్వార్థాన్ని వీడి పార్టీ కోసం పని చేయాలి. కొత్త రక్తం, పాతరక్తం అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి పనిచేస్తూ కార్యకర్తలను గౌరవించాలి. **ఏఐసీసీ సభ్యులు డాక్టర్ నరేశ్ జాదవ్**

**గట్టి ప్రయత్నం చేస్తే విజయం దక్కేది**

పలుచోట్ల పార్టీ క్యాడర్ గట్టిగా ప్రయత్నం చేయాల్సి ఉండె. కొన్నిచోట్ల పార్టీ క్యాడర్ ఓటరు వరకు వెళ్లలేకపోయింది. మంత్రి శ్రీధర్‌బాబు సమన్వయంతో ముందుకెళ్లాం. ప్రాధాన్యత ఓటుపై అవగాహన కల్పిస్తూ ప్రజల వద్దకు వెళ్లి ఉంటే నరేందర్‌రెడ్డి ఓడిపోయేవారు కారు.

# భవిష్యత్‌లో ఏటీఎంతో పీఎఫ్ విత్‌డ్రా!

**డిజిటల్ కార్యకలాపాలను మరింత విస్తరిస్తాం**

**పని విధానంలో మార్పులు తీసుకురాబోతున్నాం**

**కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ**

**బేగంపేటలో కొత్త ఈపీఎఫ్‌వో జోనల్ ఆఫీస్ ప్రారంభం**

**హాజరైన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 6:** భవిష్యత్‌లో ఏటీఎంతో ఈపీఎఫ్‌వో విత్‌డ్రాతోపాటు ఇతర లావాదేవీలను నిర్వహిం చుకునేలా మార్పులు తీసుకురాబోతున్నట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడ పనిచేసే వారైనా బ్యాంకుల నుంచి నేరుగా విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. గురువారం బేగంపేటలో కొత్త ఈపీఎఫ్‌వో జోనల్ కార్యాలయాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో కలి సి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాండవీయ మాటా ్లడుతూ.. గతం లో ఈపీఎఫ్‌వో కార్యకలాపాల్లో చిన్నిచిన్న సమస్యలు ఉండేవన్నారు. ప్రస్తుతం వాటిని పరిష్కరించినట్లు వెల్లడించారు. కార్మికులకు సేవల ను అందించేందుకు అధి ్కారులు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు. దేశానికి వెన్నెముక కార్మికులేనని, ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రధాని మోదీ నాయకత్వంలో పనివిధానంలో కూడా మార్పులు తీసుకు రాబోతున్న ట్లు ప్రకటించారు. కార్మికులకు సేవలం దించే ఈపీఎఫ్‌వో ఆఫీస్‌ను దేవాలయంగా అభివర్ణించారు. భవిష్యత్‌లో ఈపీఎఫ్‌వో కార్యక లాపాలు ఆఫీసులకే పరిమి తం కాకుండా, డిజిటల్ పరంగా మరింత విస్తృతం చేస్తామ ని చెప్పారు. సేవల కోసం ఇప్పటికే 201 టోల్ ఫ్రీ నం బర్‌ను ప్రారంభించామన్నారు. మూడురోజుల్లోనే ఈపీఎఫ్‌వో క్లుమైలు.. బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈపీఎఫ్‌వో క్లుమైలను మూడు రోజుల్లోనే చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ స్పష్టమైన ఆదే శాలు ఇచ్చారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బేగంపేటలో కొత్త జోనల్ ఆఫీస్‌ను మంజూరు చేయడంపై ప్రధాని మో దీ, కేంద్రమంత్రి మాండవీయకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సంక్షే మం కోసం కేంద్రం అనేక విధానాలను తీసుకురాబోతోందని చెప్పారు. కార్మికుల కోసం అస్యూర్డ్ బెనిఫిట్ కింద రూ.50వేలు ఇవ్వాలని నిర్ణయించ డంపై కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి నంబర్ నిలిచినట్లు చెప్పారు. కామ ర్స్ రంగంలో పనిచేసే వారికి ఈపీఎఫ్‌వో ఫలాలను అందించాలని పీఎంకు వివరిస్తానన్నారు.

# నమో.. నారసింహా!

**6 వ రోజు గోవర్ధనగిరి అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు**

**యాదగిరిగుట్టలో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**



**యాదాద్రి భువనగిరి, మార్చి 6:** స్తంభొద్భవుడు శ్రీ లక్ష్మీ నరసింహుడు కొలువైన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా భక్తజన కోటి జయ జయ ధ్వనాల మధ్య దేదీప్యమానంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజు అయిన గురువారం నాడు ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనలు, ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని గోవర్ధన గిరిదారి అలంకార శేవలో అలంకరించి. ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు వేద పండితులు, అర్చక బృందం, పారాయణికులు, అత్యంత వైభవంగా ఆలయ తిరువీధులలో భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వ హించారు. గోవర్ధనగిరి దారి అలంకార సేవలో యాదగిరి లక్ష్మీ నారసింహున్ని చూసిన భక్తులు భక్తి పరవశంతో ఊగిపోయారు. నారాయణ నరసింహ, మము బ్రోవ రావా ! యాదాద్రి నమో నరసింహ, స్వామివారిని స్తుతించారు.

**శ్రీ గోవర్ధనగిరి దారి అలంకార సేవ ప్రత్యేకత**

పరమాత్మ శ్రీకృష్ణ అవతారంలో బృందావనములు ఎన్నో లీలలను దర్శింప చేసినాడు. ఒకనాడు బృందావనంలోని గోపకులందురు మేఘాధిపతి అయిన ఇంద్రుడిని పూజిస్తే వర్షాలు పడునని, తద్వారా గోవులకు గ్రాసము లభించునని ఇంద్ర పూజ చేయడం ప్రారంభించారు. శ్రీకృష్ణుడు ఇంద్ర పూజను నిరాకరించి గోవర్ధన పర్వతమును పూజించమని చెప్పాను. దానికి కోపగించిన ఇంద్రుడు కుంభద్రోణ వర్షమును కురిపించ సాగేను. ఇంద్రుడి గర్వాన్ని అనుచుటకై శ్రీకృష్ణుడు తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోవులను గోపాలకులను రక్షించెను. శ్రీకృష్ణ పరమాత్మ లీలా... విశేషాన్ని గ్రహించిన ఇంద్రుడు గర్వాన్ని వదిలి గోవిందా: ఇతి లోకేత్వం గోశ్యం. భువి మానవ: అని గోవింద అను నామమును శ్రీకృష్ణునికి బిరుదుగా ఇచ్చి ఉపక్రమించెను. శ్రీ స్వామి వారు గోవర్ధనగిరి దారిగా భక్తులకు దర్శన భాగ్యము కలిగించుచు సర్వ జగద్రక్షకుడును తానేనని తన లీలా వైభవాన్ని దర్శింపజేయుట ఎంతో ప్రత్యేకమైనదని పండితులు,ప్రధాన అర్చకులు వివరించారు.శ్రీ స్వామివారిని సాయంకాలం నిత్యారాధనలు అనంతరం రాత్రి 7 గంటలకు సింహ వాహన సేవలో అలంకరించి మాడవీధులలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, ఊరేగింపు వేడుక నిర్వహించారు.

**సింహ వాహన సేవ ప్రత్యేకత:** శ్రీ స్వామి వారు సింహ వాహనదారుడై భక్తులకు దర్శన భాగ్యము కలిగించారు. నరసింహ కృతి కలిగిన స్వామి మృగరాజు అయిన సింహంపై ఊరేగుట ఎంతో ప్రత్యేకమైనది. మృగానాం చ మృగేంద్రోహం అని భగవత్ వచనం. కార్య దీక్షకు బుద్ధి కుశలతకు, పరాక్రమానికి, ధైర్యానికి గాంబిర్యానికి శత్రుసంహారానికి ప్రతీక సింహం భక్తుడు సింహం వంటి బలపరాక్రమాలు కలిగి పరాక్రమాలు కలిగి ఉంటే భగవంతుడు వారిపై రక్షకుడిగా ఉండి అనుగ్రహిస్తాడని ఆర్యుక్తి.

# రాష్ట్రప్రభుత్వం నిజం దాచింది !

**ఎస్ఎల్‌బీసీ రెడ్‌జోన్ అని.. రెండు సర్వేలు వెల్లడి**

**కమీషన్లకు కక్కుర్తి పడి పనులు కొనసాగించిన సర్కార్**

**ప్రమాదానికి సీఎం, క్యాబినెట్ మంత్రులు బాధ్యత**

**హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



**హైదరాబాద్, మార్చి 6:** శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్–ఎల్‌బీసీ)లో ప్రమాదం జరుగుతుందని.. ముందే తెలిసినా రాష్ట్రప్రభుత్వం నిజం దాచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం 'ఎక్స్'లో ఆరోపించారు. టన్నెల్ పనులు చేపట్టిన 'జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్' 2020లో అంబర్గ్ టెక్ ఏజీ అనే సంస్థతో టన్నెల్ సిస్మిక్ ప్రెడిక్షన్ (టీఎస్పీ) సర్వే చేయించిందని గుర్తుచేశారు. టన్నెల్‌లోని 13.88 – 13.91 కిలోమీటర్ల మధ్య ఫాల్ట్ జోన్ ఉందని సర్వే సంస్థ గుర్తించిందని తెలిపారు. సొరంగంలో నీటి లీకేజీలు భారీగా ఉన్నాయని నాటి సర్వే రిపోర్టు వెల్లడించిందన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని 2022లోనే అంచనా వేశారని స్పష్టం చేశారు. ఇదే ఏడాది జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజు, జైప్రకాష్ అసోసియేట్స్‌కు చెందిన జియోలజిస్ట్ రితురాజ్ దేశ్‌ముఖ్ మరో సర్వే చేశారని, ఆ సర్వేలో టన్నెల్‌పై ఉన్న భూఉపరితలాన్ని కచ్చితంగా అంచనా వేయకుండానే సొరంగం పనులు మొదలయ్యా యని తేల్చారన్నారు. పనుల కారణంగా వేలాది కోట్ల ప్రజాధనం వృథా కావడమే కాక, ప్రాణనష్టమూ సంభవించే పరిస్థితులు దాపురించాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నివేదికలనూ రాష్ట్రప్రభుత్వం దాచిపెట్టిందని, నివేదికలపై రాష్ట్రప్ర భుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని, అలాగే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి సీఎంతోపాటు మం త్రులు బాధ్యత వహించాలన్నారు.

## రంగంలోకి కేరళ జాగిలాలు

**కార్మికుల కోసం గాలింపు**

**ఫలించని జీపీఆర్ రాడార్ ప్రయత్నాలు**

**బురద తోడివేతకు అందుబాటులోకి కన్వేయర్ బెల్ట్**

**నాగర్‌కర్నూల్, మార్చి 6:** శ్రీశైలం ఎడమగట్టు ఎస్ఎల్బీసీ సొరంగం 14వ కిలోమీటర్ వద్ద కుప్పకూలి 8 మంది కార్మికులు చిక్కుకున్న ఘటన జరిగి 12 రోజులు కావొస్తున్నా ఇప్పటికీ కార్మికుల జాడ కనిపించడం లేదు. సొరంగంలో కార్మికుల జాడను కనిపెట్టేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. నీటి ఊట, బురద, మట్టి దిబ్బలతో పాటు టీబీఎం శకలాలు కూడా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేరళకు చెందిన హ్యూమన్ రిమైన్స్ డిటెక్టన్ డాగ్స్ (మానవ అవశేషాల గుర్తింపులో ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగిలాలు) గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఘటనా స్థలికి చేరుకున్నాయి. జాగిలాలకు శిక్షణ ఇచ్చిన హెల్పర్లను సొరంగంలోని ఘటనా స్థలానికి లోకో ట్రైన్ ద్వారా లోపలికి తీసుకెళ్లారు.

# వేడిమిని తగ్గించడానికి చెట్లు నాటడమే పరిష్కారం

## గీతం సిపోజియంలో సూచించిన ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్, 2100 నాటికి 2-4 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయనే అంచనా ఉందని, ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమకు వీలయినంతగా చెట్లు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటీ హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం 'శక్తి, ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి, ఔషధ రంగాలలోని ప్రముఖులను ఆహ్వానించి, ఈ కీలక రంగాలలో తాజా పురోగతులు, సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్చలకు వేదికగా నిలిచింది.

స్థిరమైన ఇంధన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ, గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్ ను అనుసంధానించడం యొక్క సాధ్యాసాధ్యాల గురించి ప్రొఫెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహజ వాయువు, ఇథనాల్ తో హైడ్రోజన్ ను కలపడం యొక్క తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఏపీఐ-పరిశోధన-అభివృద్ధి రసాయన శాస్త్ర అధిపతి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాకేశ్వర్ బండిచర్ ఈ సందర్భంగా 'ఫార్మా ఆవిష్కరణల'పై కీలకోపన్యాసం చేస్తూ, ఔషధ రంగంలో ఆవిష్కరణల పరివర్తన పాత్రను వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం, అందుబాటును విస్తరించడం లక్ష్యంగా జెనరిక్ ఔషధాల వాడకం పెరగాలన్నారు. ప్రపంచ ఆరోగ్య పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మనదేశం కూడా అందులో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిమాణం ప్రకారం మనది మూడవ అతిపెద్ద ఔషధ మార్కెట్ అన్నారు. ప్రపంచంలోని ప్రతి ఐదవ జెనరిక్ ఔషధం భారతదేశంలో తయారైందేనని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరమైన ఔషధాల లభ్యతకు మనదేశం గణనీయంగా దోహదపడుతోందని డాక్టర్ రాకేశ్వర్ తెలిపారు.

కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ ఆవిష్కరణ గురించి డాక్టర్ రాకేశ్వర్ మాట్లాడుతూ, ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిని వేగవంతం చేయడంలో జనరేటివ్ ఏఐ విప్లవాత్మక ప్రభావాన్ని ఆయన గుర్తించారు. ఏఐ-కనుగొన్న అణువుల కోసం ఒకటో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించడం వంటి ఇటీవలి విజయాలను డాక్టర్ రాకేశ్వర్ ఉదహరించారు. రాబోయే విస్తారమైన ఉద్యోగ అవకాశాలను నొక్కి చెబుతూ, ఆవిష్కరణలకు శక్తివంతమైన సాధనంగా ఏఐని స్వీకరించాలని వర్ధమాన శాస్త్రవేత్తలు ఆయన సూచించారు. తొలుత, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ అతిథులను స్వాగతించగా, పర్యావరణ శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఉమాదేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇంధనం, ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చర్య తీసుకోవాలని సూచిస్తూ సింపోజియం ముగిసింది.




## మైనింగ్ రంగంలో మహిళా శక్తికి అరుదైన గౌరవం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో మైనింగ్‌లో సత్తా చాటిన అతివలకు సన్మానం**

**హాజరైన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రికిషన్ రెడ్డి, రాష్ట్ర స్త్రీ ,శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క , కేంద్రబొగ్గుగనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 6 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొగ్గు గనుల్లో పనిచేస్తూ ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ఉద్యోగులు, అధికారులను హైదరాబాద్లో గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి .కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే , తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ), సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో సింగరేణి సంస్థలో మైనింగ్ అధికారులుగా భూ గర్భ గనుల్లో విధులు నిర్వర్తిస్తున్న మైనింగ్ అధికారులు అంబటి మౌనిక (పీవీకే 5 ఇంక్లైన్), అల్లం నవ్య శ్రీ(జీడీకే 11 ఇంక్లైన్)లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేస్తున్న మహిళా అధికారులను సీఎండీ ఎన్.బలరామ్ ప్రశంసించారు. భవిష్యత్ లో సింగరేణి లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు.



## 80 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన వికాస్

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ వికాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు.

## జీవిత బీమా కుటుంబాలకు ధీమా: ఈడి శ్రీనివాస్ రెడ్డి



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-06 వాయిస్ టుడే : జీవిత బీమాలు చేసుకుంటే కుటుంబానికి ధీమగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం బొంతకుంట పల్లి కి చెందిన జూపల్లి లింగరావు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో నాలుగు సంవత్సరాల క్రితం పోల్సని సంపత్ రావు ఆధ్వర్యంలో అరవై రెండు వేలు పాలసీ తీసుకోవడం ఇటీవల కాలం లో దురదృష్టవ శాత్తు ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది.నాలుగు ఇంస్టాల్మెంట్స్ కట్టినందు కు ఆయన కుటుంబానికి క్లెయిమ్ అమౌంట్ కింద ఆరు లక్షల డెబ్భై రెండు వేల రూపాయల భీమా చెక్ నూ నామిని అయినా వారి సతి మని జూపల్లి వసంత కి గురువారం అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ , ఏజెంట్స్ అయినా గుజ్జు బుచ్చరావు, మాజీ ఎంపీపీ బాలాజీ రావు, పోల్సని సంపత్ రావు , మినుపల సాగర్ రావు బండ రాజు దాసరి అనిల్, సూర్య ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రతినిధులు ఏజిఎం అట్లా సురేష్ , బి ఎం సతీష్ చందా బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ శివ, హరీష్, పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లాలో పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

బూర్గుపెల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్6: ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్గుపెల్లిలో 9 మంది అరెస్ట్ పరారీలో మరో 11 మంది, 3500/- నగదు,1,56,000రూపాయాల విలువగల కాయిన్స్,9 మొబైల్స్ స్వాధీనం ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ కార్యక్రమాలపై పటిష్ఠ నిఘా ... ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్గుపెల్లి గ్రామ శివారులో గల మామిడితోట కేంద్రంగా ఇతర జిల్లాలు నుండి మంచిర్యాల, వరంగల్,కరీంనగర్,రామగుండం నుండి 20 మంది వ్యక్తులు వచ్చి పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3500/- నగదు,156,000 రూపాయల విలువ గల కాయిన్స్, 9 మొబైల్స్ స్వాధీనం చేసుకోన్నారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ధర్మపురి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసిన పోలీసులు. ఈ దాడుల్లో సీసీఎస్ సి.ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్,కానిస్టేబుళ్లు వినోద్,రమేష్ మరియు క్యూఆర్టి సిబ్బంది పాల్గొన్నారు ...

# బిబిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా "లిటిల్ కిడ్జ్ కేర్ సెంటర్" ప్రారంభం



కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే ): 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, మధు పాల్గొన్నారు.



## మేడిపల్లిలో హైవా బోటిక్ హోటల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

వాయిస్ టుడే న్యూస్, మార్చి 06 మేడిపల్లి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో వరంగల్ హైవేకు అత్యంత సమీపంలో హైవా బోటిక్ హోటల్ ను మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హోటల్ యజమాని హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. మేడిపల్లి ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే



విధంగా సాధారణ ధరలతో లగ్జరీ రూమ్స్, బంక్వెట్ హాల్ సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో హైవా బోటిక్ హోటల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా హుస్సేన్ నాయక్ జన్మదినం రోజునే హోటల్‌ను ప్రారంభించడంతో పలువురు ఆయనకు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ అనంతరెడ్డి, బోడుప్పల్ కార్పొరేటర్ సుమన్ నాయక్, నాయకులు అభిలాష్ రెడ్డి, మోదీ నాయక్, కాశీరాం,మదన్ నాయక్, చెల్పూరి వెంకన్న, స్టేట్ సెక్రటరీ రాంబాబు నాయక్, రాసమల్ల వెంకన్న, అనిల్, రఘు పలువురు నాయకులు తదితరులు కార్యక్రమంలో హాజరై పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా బిజెపి శ్రేణుల సంబరాలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-06వాయిస్ టుడే: ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేంద్ర మోడీ న్యాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో పటాకులు పేల్చి, సీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన చిన్నమైల్ అంజిరెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, ఈ విజయంతో పట్టభద్రులు, యూత్ కు బిజెపి పై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ విపరీతంగా డబ్బులు పంచిన పట్టభద్రులు బిజెపి పార్టీ వైపే మొగ్గు చూపడం జరిగింది. మిగతా పార్టీలు పోటీ చేయడానికి ధైర్యం చేయలేక పోయాయి.ఎన్నికల్లో పోరాడిన ప్రతి బిజెపి తెలంగాణ కార్యకర్తకు ఈ విజయం అంకితం. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రులు నిత్యం శ్రమించిన బిజెపి పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం. ఈ విజయంతో పెద్దపల్లి అసెంబ్లీ జిల్లాలో, మండలంలో, గ్రామాల్లో కాషాయ హవ మొదలైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ తరుపున పోటీ చేసి అధిక స్థానాలను గెలుచుకోవడం జరుగుతుందని, అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ జిల్లా నాయకులు కడారీ అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, వేగోలపు శ్రీనివాస్ గౌడ్, ఏగొలపు సదయ్య గౌడ్, కామని రాజేంద్రప్రసాద్, చిట్టవేని సదయ్య, ఇగురం రామస్వామి, పట్టణ ప్రదాన కార్యదర్శి గజభింకర్ పవన్ పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, పల్లె తిరుపతి, భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, కందునూరి కుమార్, మెండ శంకరయ్య, వేగొలపు మల్లికార్జున్, గుంటి కుమార్, ఏళ్ళంకి రాజు, గుడ్ల వెంకటేష్, భూసారపు సంపత్, మహేష్ పటేల్, సాయి కిరణ్, తోర్రికొండ సుధాకర్, వేముల శ్రీనివాస్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కోయ్యాడ శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, సాయి కుమార్, ప్రశాంత్, ఈశ్వర్, రాజిరెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ గెలుపు పై బిజెపి నాయకులు సంబరాలు

జూబ్లీహిల్స్ 6 మార్చ్) : రహ్మత్ నగర్ చౌరాస్త లో గురువారం రోజు రహేమత్నగర్ డివిజన్ అధ్యక్షులు తంగేళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో టీచర్స్ మరియు పట్టా భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్..కొమరయ్య మరియు ఎమ్ .అంజిరెడ్డి గారి విజయం సందర్బంగా విజయోత్సవ సంబరాల్లో టపాసులు పేల్చి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్యతిథులుగా బంగారు ప్రశాంత్,కోలన్ సత్యనారాయణ,ప్రేమ్ కుమార్, కుంబాల గంగరాజు, దర్శనం నగేష్, రాజేష్, మరియు డివిజన్ నాయకులు సంజీవ్, శ్రీనివాస్ రెడ్డీ, రాకేష్ యాదవ్, రామ కృష్ణ, విశాల్ సింగ్, లక్క మహేష్ , సౌభాగ్య లక్ష్మి , శైలజ, శ్యామ్,రాబిన్,ప్రశాంత్, షానవాజ్, షేర్ ఆలం, అహ్మద్, రాము బీరదర్ తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 7 మార్చి 2025



## ఇఫ్తార్ ఏ దావత్

జూబ్లీహిల్స్ 6 మార్చ్ (వాయిస్ టుడే ): బోరాబండాలోని భారత్ నగర్, లో వాహీదా బేగం నిర్వహించిన ఇఫ్తార్ దావత్ కు హాజరైన కాంగ్రెస్ మహిళా లీడర్ హబీబ సుల్తానా..



## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సమస్యలపై పాదయాత్ర నిర్వహించి అనంతరం జిహెచ్ఎంసి నిధులతో వేసే సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లను నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివానగర్ అధ్యక్షులు నాగరాజు, డ్ . విట్టల్, ఆజం, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అజర్, ధర్మారావు, రాజు, కయ్యం, సంపత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో దేవుని సంఘము'హోల్డ్ హోప్! ప్రచార కార్యక్రమము నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే ): దేవుని సంఘము ప్రపంచ పరిచర్య సంస్థ(జనరల్ చైర్మన్ పాస్టర్ జూ-చియోల్ కిమ్, ఇకపై దేవుని సంఘము అని పిలుస్తారు) ప్రపంచవ్యాప్తంగా మన పొరుగువారి జీవితానికి ఆశను అందించుటకు ప్రపంచవ్యాప్తంగా 'హోల్డ్ హోప్! ప్రచారకార్యక్రమమును ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఫిబ్రవరి 20) జ్ఞాపకార్థం నిర్వహించారు'. ' హోల్డ్ హోప్!' అనే అర్థాన్ని కలిగి ఉన్న ఈ ప్రచార కార్యక్రమము 5వ తేదీన హైదరాబాద్‌లో కూడా జరిగింది. దేవుని సంఘం విశ్వాసులు హైదరాబాద్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి 25 సెట్ల ఆహారమును పంపిణీ చేశారు. ప్రతిడబ్బాను 3కిలోల బియ్యము, 3 కిలోల కంది పప్పు, 3 కిలోల చక్కెర, 5కిలోల పిండి మరియు 1 లీటరు నూనెతో జాగ్రత్తగానింపారు. ఈ కార్యక్రమానికి దేవుని సంఘం ప్రతినిధులు మరియు ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎక్స్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమాజాన్ని తల్లి ప్రేమతో మెల్కొల్పుతూ పేద ప్రజలకు ఆహార సమాగ్రి ద్వారా పొరుగు వారి పట్ల ఆ ప్రేమను కనబరుస్తున్న వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ఒక అద్భుతమైన సంఘం అని ఆయన పెర్గొన్నారు." విరాళంగా ఇచ్చిన వస్తువులను తార్నక ప్రాంతంలోని 25 మున్సిపాలిటీ సింబ్బందుల కుటుంబాలకు అందజేశారు.



## వధువు వరులను ఆశీర్వదించిన ప్రముఖులు

జూబ్లీహిల్స్ 6 మార్చ్ (వాయిస్ టుడే ): ఓంనగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంబాబు యాదవ్ కుమార్తె వివాహం గురువారం రాత్రి రహేమాత్ నగర్ డివిజన్ లోని ఓంనగర్ లో వివాహం వైనహావం గా జరిగింది.. తెలంగాణ ఉద్యమకారులు.. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ప్రముఖ సంఘాసేవకులు శ్రీశైలం యాదవ్. వడ్డెర సంఘము నాయకుడు.. అనంతయ్య నర్సింహా.. వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు.



## రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే కార్యక్రమాలను నిబద్ధతతో కొనసాగిస్తుంది

### పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే కార్యక్రమాలను నిబద్ధతతో కొనసాగిస్తుందనీ పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. గురువారం దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి దయాకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి, టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరై మహిళా దినోత్సవం క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం అద్దంకి దయాకర్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులు రక్షణ వెనుక వేలాది మంది సాంఘిక సంస్కర్తలు సంస్థల పోరాటాల త్యాగాలు ఉన్నాయని తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన చట్టాలు రాజ్యాంగం ద్వారా మహిళల జీవితాల్లో గొప్ప విప్లవాత్మక మార్పు తెచ్చిందనీ అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మహిళా శారీరక మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ శక్తి మేరకు పనిచేసే సాంస్కృతి తెలంగాణ మహిళలకు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిజీవో మహిళ విభాగం నేతలు డాక్టర్ దీపా రెడ్డి, సుజాత, శిరీష, రామ్ రెడ్డి, సత్యనారాయణ, శ్యామ్, ప్రొఫెసర్ మల్లేశం, సహదేవ్, శ్రీనివాస మూర్తి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలకు మలుపుగా పరిగణించాలి

### సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి

సికింద్రాబాద్, మార్చి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలకు మలుపుగా పరిగణించాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి పేర్కొన్నారు. అధికారానికి దూరంగా నెట్టివేయబడుతున్న సామాజిక వర్గాలకు అధికారం అనే నినాదం తీవ్ర చర్చనీయాంశంగా మారి మొదటిసారి సామాజిక ఏ జెండా ఎన్నికల్లో ప్రధాన అంశంగా వచ్చిందన్నారు. గురువారం ముషీరాబాద్లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సమావేశం జరిగింది. ధన రాజకీయాలను శాసిస్తున్న తరుణంలో బలహీన వర్గాలు మేము సైతం అంటూ ముందుకు రావడం శుభ పరిణామన్నారు. కొంత మేరకు అధికార ప్రజాస్వామీకరణకై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో ఓ పరిణామంగా చూడాలని కోరారు. అధికారం కొన్ని వర్గాల చేతిలో బందీ అవ్వడం రాష్ట్ర వెనుక బాటు తనానికి గురి చేస్తుందని విమర్శించారు. ఎక్కువ సామాజిక వర్గాలు అధికార భాగస్వామ్యాన్కై ముందుకు రావడం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. అలాంటి మార్పును తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా కోరుకుంటున్నారని ఈ ఎన్నికల ఫలితాలు ప్రజల ఆకాంక్షల వెలువకు అవకాశము కల్పించిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సామాజిక అంశం బలంగా తెరమీదకి వస్తుందని అధికార భాగస్వామ్య కోసం ఉద్యమిస్తున్న సమాజ్ వాది పార్టీ అధికార కేంద్రీకరణకై ముందుకు నడుస్తుందని తెలిపారు.




## పేద మున్నూరు కాపుకు వధువుకు పుస్తెమెట్ట అందజేసిన నిమ్మ శంకర్ దంపతులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఆఫీసులో లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో నిమ్మ శంకర్ దంపతులు నిరుపేద మున్నూరు కాపు ముత్యాల శివకుమార్ డ్రైవర్ కూతురు వివాహ సందర్భంగా వస్త్రే, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మ శంకర్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితం లో విద్య, ఆరోగ్యం, వివాహం చాలా ముఖ్యమైందని, అలాంటి వాటికి నిరుపేదలు ఎంతో గాను కష్టపడుతూ ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారి కోసం ఆర్థికంగా నిరంతరం తన వంతు కృషి చేస్తానని నిమ్మ శంకర్ దంపతులు తెలిపారు. అధ్యక్షులు లింగిశెట్టి హనుమంతరావు మున్నూరు కాపు నిరుపేదలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్న హనుమంతరావును అభినందించారు. ముత్యాల శివ ఆటో డ్రైవర్ తన కూతురు పెళ్లికి అండగా ఉన్న మున్నూరు కాపు సంఘానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్య క్రమంలో కోశాధికారి చేరాల శ్రీనివాస్, సెక్రటరీ ఘర్ష మోహన్, పాశం సునీల్, బిల్లా కంటి రవి కాంత్, (EC Member Mahasabha) మున్నూరు చందు, కట్కూరి శ్రీకాంత్, నవ్వుల ప్రభాకర్, హరికృష్ణ, శంకర్రావు, ప్రతాప్ కుమార్, బొడ్డు సంపత్, మహిళా లీడర్స్ అడ్వకేట్ జ్యోతి, అడ్వకేట్ గాజుల సంగీత, భాగ్యలక్ష్మి, మల్లేపల్లి సంధ్య, శిరీష, సుజాత, పింకీ, చిక్కి పాల్గొన్నారు.




## వైద్య విద్య చాలా ముఖ్యం విద్యార్థులు వైద్య విద్యపై దృష్టి సారించాలి

### రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ కుమార్ యాదవ్

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో వైద్య విద్య చాలా ముఖ్యమని, విద్యార్థులు వైద్య విద్యపై దృష్టి సారించాలని రాజ్యసభ సభ్యులు ఏం అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే, ప్రొఫెసర్ ఎమ్ ఎల్ స్రోఫ్ 123 వ జయంతిని పురస్కరించుకొని గురువారం తార్నాకలోని సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయంలో ఫార్మా యానిమేషన్ 2025 సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మహా విద్యాలయ చైర్మన్ డాక్టర్ బి ప్రభ శంకర్,వి పి సింగ్, జై నాయుడు, డాక్టర్ ఎం వెంకటరమణ, బాలరాజు, రఘువీర్, సునీల్, కార్తీక్ రావు, నందన్ కుమార్, నాగేశ్వర గుప్తా హాజరై ఈఎంసి టు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో వైద్య వృత్తి చాలా కీలకమన్నారు. అందరికీ వైద్యం అందించడం డాక్టర్ల గొప్పతనం అని కొనియాడారు. వైద్య వృత్తిపై ఆసక్తి కనబరిచి వైద్య విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహా విద్యాలయ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, సెక్రటరీ బి హనుమంత రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి మమత పాల్గొన్నారు.

## ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ నేషనల్ అవార్డ్స్ ప్రధానోస్తావా కార్యక్రమం




హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం తెలంగాణ ప్రభుత్వము మరియు శ్రీరామ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లేట్ ఉస్తాద్ జకీర్ హుస్సేన్ పేరు మీదుగా బహుమతుల ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు,కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , కాంగ్రెస్ సీనియర్ లీడర్ గ్రేటర్ హైదరాబాద్ సి.బద్రీనాథ్ యాదవ్, డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ, సితరిస్ట్ పాండురంగ ముతాలిక్, ఆర్టిస్టులు మరియు ఆర్గనైజర్ కే శంకర్ పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ ఉద్యమకాల జేఏసి డిమాండ్

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,సీనియర్ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్, జేఏసీ సెక్రటరీ జనరల్ టీ ప్రఫుల్ రాం రెడ్డి అన్నారు. బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే సందర్భంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం కే రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, రేవంత్ ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలను లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు కవరేజ్ చేశారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మికాంతం, చర్చల చంద్రన్న ప్రసాద్,డోలక్ యాదగిరి, పెద్ద యాదగిరి,అంజలి, జర్నలిస్టులు పి కరుణాకర్, బి శ్రీనివాస్, నర్సింహా, అఖిలేష్, ఎం కిరణ్, సత్యం, గణేష్, శేఖర్,అనిల్, శ్రీధర్, రహీమ్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు

**9న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ**

**చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్....**

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతి అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్ అన్నారు. గురువారం చిక్కడపల్లి లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మశాలి మహాసభల పోస్టర్ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో పద్మశాలీలు 12 శాతం ఉన్నారని మేమంతా మాకు అంతా నినాదంతో పద్మశాలిల డిమాండ్లను సాధించుకోవాలని కోరారు. ఈనెల 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే అఖిల భారత పద్మశాలి సంఘం 17వ మహాసభ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలు పద్మశాలిల ఉద్యోగుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ మహాసభలకు దేశం రాష్ట్రం నలుమూలల నుంచి పద్మశాలీలు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో



పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ బాలరాజ్, సుదర్శన్ రావు, శ్రీకాంత్, శివకుమార్ పాల్గొన్నారు.

# ఖద్దరు బట్టలు.. గదర్ మాటలు.. కల్లు దాగిన కోతిలా.. చెంగ చెంగ ఎగురుతున్న ఓ టిఆర్ఎస్ చోటా నాయకుడు?

**నాలాపై ఇంటి నిర్మాణం... ఈ భూకబ్జాదారుడికే చెల్లుబాటు...? పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు...?**

**ఖద్దరు బట్టలు.. గదర్ మాటలతో... జర్నలిస్టులను బెదిరింపులు....నీ బెదిరింపులకు నిఖాసైన అయిన జర్నలిస్టులు ఎవరు భయపడరు... ఖబర్దార్ టిఆర్ఎస్ చోటా నాయకుడా ఇక కాస్కో...?**

**సరస్వతీ నగర్ నాలాపై నిర్మించిన ఇంటి నిర్మాణానికి ఎలాంటి పర్మిషన్ లేదని ఆర్టిఐ కింద లేఖ అందజేసిన ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులు**

**నా పట్టా భూమి..నా ఇష్టం.. ఉప్పల్ మెట్రో హెచ్ఎండిఏలో కబ్జాలు పెడతా.. తానే అంటే...తందానానా ఆడుతా.. నువ్వు ఎవరు...? నీ సంగతి చూస్తా...? నాలా కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేశాను... ఏం చేస్తావ్.. ఆ ఇల్లును కూల్చేందుకు..ఎవ్వరికి దమ్ముంది..? నీకు ఎవరు చెబుతున్నారు..? నాపై వార్తలు రాయమని అంటూ..నా అక్రమాలపై ఎలా రాస్తావు అని.. ఉప్పల్ టిఆర్ఎస్ చోటా నాయకుడు కల్లు తాగిన కోతి వలె చెంగ చెంగా ఎగురుతూ "వాయిస్ టుడే దినపత్రిక "మేడ్చల్ బ్యూరో ఇన్చార్జి.. శ్రీశైలం ను.. ఉప్పల్ జిహెచ్ఎంసి లో బుధవారం సాయంత్రం బెదిరించి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఖద్దరు బట్టలు..గదర్ మాటలు మాట్లాడుతూ..ఈ నాయకుడు చీ.. చీ.. నాలా కబ్జా పెట్టి.. ఇంటి నిర్మాణం చేపట్టడం, ఉప్పల్ భగాయత్ హెచ్ఎండి లేఔట్ లో ప్లాట్ల లో.. ఎవరు మన్ను పోసినా..ఫీటుకు ఐదు రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్లు.. పార్కులు కబ్జా చేసి వ్యాపారాలు నడుపుతూ రెంట్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడం.. ఇతనికి ఏమి దుర్బుద్ధి అని హెచ్ఎండిఏలో ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు కనిపిస్తే గద్దలా వాలిపోయే ఈ భూకబ్జాదారుడు.. ఉప్పల్ సరస్వతి నగర్ కాలనీలో ఏకంగా నాలను ఆక్రమించుకొని ఇంటినిర్మాణం చేపట్టిన సంగతి అందరికీ తెలిసిందే. నాలాపై ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం కాలనీ వాసులకు తెలియడంతో గత ఏడాది క్రితం ఇంటి నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు నేలమట్టం చేశారు. ఇదే విషయమై గతంలో కూల్చడం ఏంది.. ప్రస్తుతం నాంచడమేంది అని..? వాయిస్ టుడే దినపత్రికలో వార్తను ప్రచురించాము. ఈ నాలా పై కట్టిన నిర్మాణానికి ఉప్పల్ జిహెచ్ఎంసి వారు ఏ మేరకు పర్మిషన్ ఇచ్చారు. వారికి రిజిస్ట్రేషన్ పేపర్స్ ఉన్నాయా...? ఈ భూ అక్రమ దారుడు నాలాపై ఇంటి నిర్మాణం చేపట్టడం ఏంటని...ఈ విషయంపై ఆర్టీఐ కింద సంక్షిప్తంగా సమాధానం ఇవ్వాలని "వాయిస్ టుడే రిపోర్టర్"జిహెచ్ఎంసి వారికి దరఖాస్తు పెట్టుకున్నారు. అందుకు వారు బుధవారం సాయంత్రం ఇస్తామని చెప్పడంతో జిహెచ్ఎంసి ఆఫీసునకు "వాయిస్ టుడే రిపోర్టర్ "వెళ్లడంతో.. నా భూమి నా ఇష్టం అంటూ.. నా అక్రమాలను వెలికి తీయడానికి నీవు ఎవరు అని..నన్ను బెదిరించి.. నీ అంతు చూస్తానని.. మా అయ్యలు సంపాదించిన భూములు అమ్మాము.. మా ఇష్టం.. మిగిలిన భూములు మేమే తీసుకుంటాం.. అమ్ముకుంటాం.. నీవు ఎవరని.. ఆర్టిఐ కింద..నాలాపై ఇంటి నిర్మాణం చేపట్టిన విషయాన్ని నీవు అడగడం ఏందని.. ఉప్పల్ జిహెచ్ఎంసి ఆఫీసులో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసు అధికారుల ముందు దుర్భాషలాడుతూ.. కల్లు తాగిన కోతి వలె చెంగ చెంగా ఎగురుతూ..తనను భయాందోళనలకు గురిచేసినట్లు" వాయిస్ టుడే రిపోర్టర్ శ్రీశైలం "ఆవేదన వ్యక్తం చేశారు. మీ రిపోర్టర్లు అంతా నిత్యం నా దగ్గరికి వచ్చి డబ్బులు తీసుకుంటారని,నా దగ్గర తాగుతారు..తింటారని.. ఆయన సంబోధిస్తూ చివాట్లు పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిలో ఓ నిరుపేద బిడ్డ 60 గజాలలో రేకుల షెడ్డు వేసుకుంటే వెంటనే జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేసి వారి కుటుంబాన్ని రోడ్డుపైన వేయడం,కానీ అదే ప్రభుత్వ స్థలాల్లో టిఆర్ఎస్ ఈ చోట రాజకీయ నాయకుడు కోటి రూపాయలు విలువ చేసే వంద గజాలు స్థలాన్ని అక్రమించుకుని ఇంటి నిర్మాణాలు చేపడితే తూతూ మంత్రంగా అధికారులు కూల్చివేయడం.. మరి ఆ ఆక్రమణదారులు వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టడంతో వారికి అధికారులు ఊతం పలకడం ఏంటి అని..? ఆయన అన్నారు. ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు ఆక్రమించి షెడ్ల నిర్మాణాలు చేపట్టి వ్యాపారులకు అద్దెలకిచ్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్న ఈ భూబకాసురుడుపై.. ప్రభుత్వ భూములు కాపాడాలని ఉద్దేశంతో ఉప్పల్ కార్పొరేటర్ ప్రతినిధులు గతంలో ఫిర్యాదు చేయడంతో అట్టి అక్రమ నిర్మాణాలు కూల్చివేయించారు. అలాంటి వాస్తవాల వార్తలు రాయడం రిపోర్టర్ తప్పా అని.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పేపర్లలో "హెచ్ఎండిఏ లో ప్రభుత్వ పార్కులలో అక్రమ నిర్మాణాలు.." అని రావడంతో వాటిని నేలమట్టం చేశారు. ఆయన అక్రమ సంపాదనకు గండి పడటంతో రిపోర్టర్ల పై కక్షపెంచుకున్న ఆ నాయకుడు ఉప్పల్ రిపోర్టర్లను చివాట్లు పెట్టడం, బెదిరించడం, ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులకు ఏ మేరకు ముడుపులు అందించారో కానీ ..ఏకంగా నాలాను ఆక్రమించి మరోసారి ఇంటి నిర్మాణం చేపట్టిన సంఘటన ఉప్పల్ లోని సరస్వతి నగర్ కాలనీలో గత ఐదు నెలల కింద చోటుచేసుకుంది. ఈ భూకబ్జాదారుడు ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులకు ఏలా సమ్మతింపజేశాడో కానీ.. అదే నాలాపై ఇంటి నిర్మాణం చేపట్టి కోటి రూపాయల ఆస్తిని కూడగట్టుకుని లేబర్ కు కిరాయికి ఇచ్చినట్లు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నాలాపై భూ కబ్జాదారుడు నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణానికి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ అనుమతి ఇచ్చారా...లేక టిఆర్ఎస్ భూ కబ్జా నాయకుడు తన పలుకుబడితో ఇంటి నిర్మాణం చేపట్టారా అని.. ఆ కాలనీ ప్రజలు రుసరుస లాడుతున్నారు. ఏది ఏమైనా సరే జిహెచ్ఎంసి అధికారులు అప్పుడు కూల్చడమేంది..? ఇప్పుడు నాన్చడమేందని..? జిహెచ్ఎంసి అధికారుల కళ్ళకు ఈ అక్రమ నిర్మాణం కనిపించడం లేదా అని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాపై ఇంటి నిర్మాణం చేపడితే విద్యుత్ అధికారులు మీటర్ ను ఎలా బిగిస్తారని,విద్యుత్ అధికారులకు ఏ మేర డబ్బులు ముట్టాయోనని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా సరే విద్యుత్ విజిలెన్స్, జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు చొరవ తీసుకుని నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, సరస్వతీ కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

**నాలపై అక్రమ నిర్మాణలను తొలగించి వారిపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఉప్పల్ కార్పొరేటర్ కు విన్నపం :-**

నాలాపై అక్రమ నిర్మాణం చేపట్టిన భూ కబ్జాదారుని అక్రమ నిర్మాణాలపై సంబంధిత ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి. దృష్టి సారించి వాటిని తొలగించి,అట్టి స్థలాన్ని ప్రభుత్వ, ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు.

**నాలాపై నిర్మించిన ఇంటికి ఏలాంటి పర్మిషన్ లేదు:-టిపిఓ సురేష్**

ఉప్పల్ సరస్వతి కాలనీ లో నాలాపై అక్రమంగా నిర్మించిన ఇంటికి ఏలాంటి పర్మిషన్ లేదని టీపిఓ సురేష్ ఆర్.టి.ఐ కింద లేఖను అందజేశారు. ఈ అక్రమ నిర్మాణాలు ఎప్పుడు కూల్చివేస్తారని" వాయిస్ టుడే దినపత్రిక "రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు తాము ఇంటి నిర్మాణాన్ని తొలగిస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.



నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను గతంలో జిహెచ్ఎంసి అధికారులు తొలగించిన దృశ్యం



ప్రస్తుత ఫోటోలు

**కోస మెరుపు:-** ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు.. ఈ భూకబ్జాదారుడు.. గద్దలా వాలిపోయి ఆ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం.. నాలాలు కనిపిస్తే సైతం..వాటిని వదలకుండా ఇంటి నిర్మాణం చేపట్టడం.. లక్షల రూపాయలు కూడ గట్టుకోవడం...ఇది ఎంతవరకు సమంజసమోనని.. ఆయన మనస్తత్వానికి తెలవాలని ప్రజలు అంటున్నారు. సరస్వతీ నగర్ కాలనీలో నాలాను కబ్జా పెట్టి ఇంటి నిర్మాణం చేపట్టింది..ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు కబ్జా పెట్టింది..ఈ భూ భకాసురుడేనని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నా భూమి.. నా ఇష్టం..నాలా పై ఇంటి నిర్మాణం చేపట్టా..ఏం చేస్తావు... ఆర్టిఐ కింద సమాచారం అడుగుతున్నావటా.. నీవు ఎవరు..? టిఆర్ఎస్ చోటా నాయకుడి బెదిరింపు..?

నాలాపై కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టాడంపై సమాచారం కోసం జిహెచ్ఎంసికి "వాయిస్ టుడే రిపోర్టర్"వెళ్లగా అక్కడికి వచ్చిన టిఆర్ఎస్ చోటా నాయకుడు కల్లు తాగిన కోతివలే చెంగ చెంగ ఎగురుతూ.. అకారణంగా నాపై దుర్భాషలాడి చివాట్లు పెట్టాడని" వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి" శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు.

# గిరిజన శక్తి సంస్థాగత నిర్మాణం రాష్ట్ర కార్యక్రమాని కై జిల్లా కమిటీలు

**గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్**



సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): గిరిజన శక్తి సంస్థాగత నిర్మాణం రాష్ట్ర కార్యక్రమ నిర్వాణకై గిరిజన శక్తి సలహాదారులు కోఆర్డినేటర్స్ జిల్లా ఇన్చార్జి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ స్టేట్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్, స్టేట్ ఆర్గనైజేషన్ అడ్వైజర్స్ డాక్టర్ భూక్య రాజారాం నాయక్, స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ గుగ్గులోతు రమేష్ నాయక్, స్టేట్ కోఆర్డినేటర్స్ ధనావత్ భరత్ నాయక్, వివిధ జిల్లాల ఇన్చార్జులు, కోఆర్డినేటర్స్ చిరంజీవి నాయక్, వసంత్ నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మధు నాయక్, వినోద్ నాయక్, మంగీలాల్ నాయక్, రాంప్రసాద్ నాయక్, రామచంద్ర నాయక్ లను నియమించారు. గిరిజన శక్తి సంస్థ ను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిష్టాత్మమైన కమిటీల నిర్మాణం కొరకు కష్టపడి పని చేసే వారందరికీ బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వెంకటేష్ చౌహాన్ తెలిపారు.

# అకౌంటెంట్ నిర్వచనంలో కాస్ట్ అకౌంటెంట్ చేర్చాలి

**ప్రభుత్వ వికసిత్ భారత్ విజన్‌ను సాకారం చేసేందుకు కర్తవ్యాన్ని పోషించదానికి కట్టుబడి ఉన్నాం...**

**ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ (సిఎంఎ)**



సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): దశాబ్దాల నాటి ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను కొత్త ఆదాయపు పన్ను విధానం మరింతగా సరళీకృతం చేస్తుందని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ అభిప్రాయ పడింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2025 ఆదాయ పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని సంస్థ హైదరాబాద్ చాప్టర్ ఛైర్ పర్సన్ సీఎంఎ, డాక్టర్ లావణ్య కందూరి చెప్పారు. గురువారం దోమలగూడలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ బిల్లు నిబంధనలు సమీకరించడం, వాడుకలో లేని నిబంధనలు తొలగించి, పారదర్శకమైన చట్టపరమైన వ్యవస్థను నెలకొల్పే దిశగా ఉన్నాయని తెలిపారు. వివాదాలు తగ్గించడం, స్వచ్ఛంద పన్ను చెల్లింపును మెరుగుపరచడం అనే ప్రభుత్వ సంకల్పం బిల్లులో స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లక్ష్యాన్ని సాధించడానికి ప్రాథమిక నిర్మాణాత్మక మార్పులకు కేంద్రం నాంది పలికిందని తెలిపారు. ప్రభుత్వ వికసిత్ భారత్ విజన్‌ను సాకారం చేసేందుకు తమవంతు కర్తవ్యాన్ని పోషించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.అంతే కాకుండా ఆదాయపు పన్ను బిల్లు 2025ను పరిశీలించేందుకు లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి ఒక వినతిపత్రం అందించామని, అందులో 'అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్' అనే పదాన్ని చేర్చాల్సిన అవసరాన్ని సూచించామని వెల్లడించారు. దీనివల్ల వ్యాపార రంగంలో విస్తృత ప్రాతినిధ్యం, సమగ్రత, పన్ను తదితర కార్యకలాపాల్లో కాస్ట్ అకౌంటెంట్ల ప్రత్యేక నైపుణ్యాలను వినియోగించుకోవడం సులభమవుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న పన్ను విధానంలో వీరి పాత్ర మరింత బలోపేతం అవుతుందని లావణ్య వివరించారు. ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సీఎంఏ ఖాజా జలాలుద్దీన్, కేంద్ర మండలి సభ్యులు డాక్టర్ కేసీహెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జానారెడ్డి పై తీన్మార్ మల్లన్న వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి**
**చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ**



సికింద్రాబాద్, మార్చి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): మాజీ మంత్రి కే జానారెడ్డి పై చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జానారెడ్డి జీవితం మొత్తం పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల కోసమే ఉన్నారని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని మకుటం, కులం మతం వర్గం అంటూ లేని తెలంగాణ సాధకుడు జానారెడ్డి అని కొనియాడారు. అలాంటి జానారెడ్డి పై స్థాయికి మించి మాట్లాడితే మంచిది కాదని,ప్రభుత్వాన్ని ప్రశ్నించు అంతేకానీ జానారెడ్డి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సబ్బండ వర్గాల పక్షపాతిగా ఉన్న జానారెడ్డి కుల గణన విషయంలో కుట్రలు చేస్తున్నారని తీన్మార్ మల్లన్న విమర్శించడం సరికాదన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు ఎలా బుద్ధి చెప్పాలో మాకు బాగా తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గొల్లపల్లి దయానంద రావు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన పుల్లయ్య బాధితులకు న్యాయం చేయాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. సనత్ నగర్ లోని బీకే గూడలో నివసించే పుల్లయ్య గత కొన్ని సంవత్సరాలుగా చిట్టీలను నడుపుతూ ఇటీవల పరారీ అయ్యాడు. దీంతో పుల్లయ్య వద్ద చిట్టీలు కట్టిన సనత్ నగర్, దాసారం బస్తీ లకు చెందిన బాధితులు వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తాము నిత్యం వివిధ రకాల పనులు చేసుకుంటూ చిట్టీలు కట్టామని, పుల్లయ్య నమ్మించి మోసం చేశాడని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సనత్ నగర్ ఇన్స్పెక్టర్ , ఇతర పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులు అంతా పేద, మధ్య తరగతి కుటుంబాలేనని వివరించారు. వీలైనంత త్వరగా పుల్లయ్యను పట్టుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

# మున్నూరుకాపు ముద్దుబిడ్డ శ్రీ చుక్క అశోక్ కుమార్ సేవలు చిరస్మరణీయం




హైదరాబాద్ (వాయిస్ టుడే): పాతనగర మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శిగా చుక్క అశోక్ కుమార్ మున్నూరుకాపు కులానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని ఆస్ట్రేలియాకు బయలుదేరుతున్న సందర్భంగా పాతనగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో చుక్క అశోక్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాతనగర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తిరుపతి శివకుమార్, సలహాదారులు కొండూరు వినోద్ కుమార్, కొంతం సురేష్ బాబు, కావేటి గోవింద్ రాజ్, కమటం రమేష్, ఉపాధ్యక్షులు మడిగెల భాస్కర్ రావు, సున్నం అశ్విన్, ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి గడ్డి పాంచజన్యం, కోశాధికారి పొన్న బాలరాజ్, కార్యవర్గ సభ్యులు తోట అశోక్, ముత్యాల సత్యనారాయణ, సుంకరి వేణు, తిరుపతి చంద్రశేఖర్, అల్లాడి ప్రసన్న, తిరుపతి నాగేష్, శ్రీ కైలాస రాఘవేంద్ర పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఘర్షణ వ్యక్తి మృతి



సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): మద్యం మత్తులో జరిగిన ఘర్షణ వ్యక్తి మృతికి దారి తీసిన ఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సీతాఫల్మండి ఉప్పర బస్తీకి చెందిన యాదగిరి తనయుడు నగేష్(28) మల్కాజ్ గిరిలోని స్మశాన వాటిక బ్యాండ్ మేళంలో పని చేస్తాడు. నర్సింగ్, సాయి అనే ఇద్దరు యువకులు మరో స్మశాన వాటికలో అదే పని చేస్తారు. మరో యువకుడు శభరిష్ క్యాబ్ డ్రైవర్ పని చేస్తున్నాడు. వీరంతా స్నేహితులు. బుదవారం రాత్రి 9గంటల ప్రాంతంలో నర్సింగ్ అనే వ్యక్తి నగేష్ కు పోన్ చేసి బయటకు పిలిచాడు. బయటకు వెళ్లిన నగేష్ తిరిగి రాలేదు అర్ధరాత్రి తరువాత మృతుడి స్నేహితులే మృతుడి తండ్రికి పోన్ చేసి మీ కొడుకుకు ఆక్సిడెంట్ జరిగింది గాంధీ హాస్పిటల్ కు తీసుకు వెళ్లామని చెప్పారు. గాంధీ హాస్పిటల్ కు వెళ్లిన యాదగిరి అప్పటికే చనిపోయిన తన కొడుకు నగేష్ తలపైన, శరీరం పైన ఉన్న గాయాలను చూసి, అనుమానంతో చిలకలగూడ పోలీసులకు పిర్యాదు చేశాడు. తన కొడుకును నర్సింగ్ హత్యచేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు అప్పటికే పరారైన ముగ్గురు యువకులను గంటల వ్యవధిలో గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. మద్యం మత్తులో వరుసకు బావా బమ్మర్దులైన నగేష్, నర్సింగ్ ఇద్దరు గొడవ పడ్డారని, ఆవేశానికి గురైన నర్సింగ్ కట్టెతో విచక్షణా రహితంగా దాడి చేయడంతో నగేష్ తీవ్ర గాయాలపాలయ్యాడు. కోన ఊపిరితో ఉన్న నగేష్ ను స్నేహితులు ముగ్గురు కలసి గాంధీ హాస్పిటల్ కు తరలించి బ్రతికించుకునే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. మృతుడు నగేష్ బార్య గర్భిణి అని, 4ఏళ్ల కూతురు ఉన్నట్లు చెప్పారు.



## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహాయం మరువలేనిది

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన భవాని అనే విద్యార్థిని కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నత విద్య అభ్యసించడం కోసం రెండు సంవత్సరాలు క్రితం ఆర్థిక సహాయం అందజేశారు.ఆ విద్యార్థిని లండన్ లో మాస్టర్ ఎంబిఏ పూర్తి చేసుకొని గురువారం రోజు యాదగిరిగుట్ట లో బీర్ల అయిలయ్యని మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కొండా సురేఖ భావోద్వేగం

తన చుట్టూ ఉన్న మనుషులతోనే కాదు... మూగ జీవాలతోనూ భావోద్వేగభరిత సత్సంబంధాలు నెరిపిన మనసున్న నేత మంత్రి కొండా సురేఖ.లిఅల్లారు ముద్దు చూసుకున్న హ్యాపీ(పెంపుడు కుక్క) ఆకస్మిక మరణంతో కన్నీరుమున్నీరైన సురేఖ గుండెపోటుతో చనిపోయిన తన హ్యాపీకి తీరని బాధలోనూ ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన వైనం.లిహ్యాపీ హఠాన్మరణంతో సురేఖ కుటుంబీకులు, సిబ్బంది కన్నీటి పర్యంతం.లిగత కొన్నాళ్ళుగా హ్యాపీతో మధుర అనుభూతులను పంచుకున్న మంత్రి సురేఖ, స్టాఫ్.



## ఆనాటి పాతకాలం రుచులతో నేటి తరానికి పొలం రెస్టారెంట్ రుచులు మీ ముందు

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లో పల్లవి-రాజేశ్వర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పొలం రెస్టారెంట్ ను గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి యజమానితో కలిసి ప్రారంభించారు.అనంతరం చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన ఇండోర్ క్రికెట్ ప్రాంగణాన్ని ప్రారంభించి కాసేపు క్రికెట్ ఆడారు.నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను పూర్తిగా తిరిగి పరిశీలించారు.ప్రజలకు పోష్టికమైన ఆహారాన్ని అందిస్తున్న యజమానిని వారు అభినందించారు.యజమాని పల్లవి-రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొలం అంటే ముందుగా పల్లేటూల్లల్లో పొలాల్లో పనికి వెలితే అక్కడికి మధ్యాహ్నం సద్ది టిఫిన్ బాక్స్ తీసుకెళ్లి తింటే ఆ ఆనందమే వేరని అలాంటి అనుభూతితో పల్లె వాతారవరణంలో చేసిన వంటల రుచులలాగే తమ రెస్టారెంట్లో రుచులు ఉంటాయని శాకాహారం-మాంసాహారంతో కూడిన వంటకాలు అన్ని రకాలలుగా సదుపాయం ఉందని ప్రతి ఒక్కరు ఒక్కసారి విచ్చేసి తమ రెస్టారెంట్ రుచులను రుచి చూడాలని వారన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన పెద్దలను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛము అందజేసి స్వాగతం పలికారు.పిలవగానే తమపై ప్రేమతో విచ్చేసిన మైనంపల్లి హన్మంత్ రావు కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో కుటుంబ సభ్యులు.బంధువులు అభిమానులు.స్నేహితులు నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# శ్రీ హస్తిన మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






సికింద్రాబాద్, మార్చ్ 0 6 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక లోని మర్రి కృష్ణ హాల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని శ్రీ హస్తిన మహిళా మండలి డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మోటివేషనల్ స్పీకర్ ప్రియా చౌదరి, జీడిమెట్ల ఎస్సైతేజశ్రీ, యూట్యూబర్స్ కవిత, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ గీత అడ్వకేట్ అలీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు చిన్న చిన్న వాటికి కూడా మనోస్థైర్యాన్ని కోల్పోతున్నారని, ఈ జనరేషన్ పిల్లలు చాలా డిప్రెషన్ కు గురయి ఆత్మహత్యలు చేసుకోవడం లాంటివి చేస్తున్నారని, ప్రతి ఒక్క మహిళ కష్టపడే పైకి వచ్చారనీ ఎవరికి ఏది పూల బాట కాదు ముళ్ళ బాట నుండే అన్ని నేర్చుకున్నారని ఈ జనరేషన్ మహిళలు తెలుసుకోవాలన్నారు.

మహిళలు మన దేశం లోనే కాదు అంతర్జాతీయంగా చాలా వరకు అడ్మినిస్ట్రేటివ్ పొజిషన్స్లో ఎదగాలన్నారు, ప్రస్తుతం మన భారత దేశంలో చట్టసభల్లో 33% రిజర్వేషన్ సాధించడం కోసం ఇంత టైం పట్టిందనీ ఇప్పుడు సమయం వచ్చిందన్నారు. సమర్థవంతమైన మహిళలకి మహిళలు రన్ చేసే ఇన్స్టిట్యూట్స్ గాని మహిళలు రన్ చేసే ఏ సంస్థలు గాని చాలా బాగా ఫంక్షన్ అవుతాయన్నారు. మోడల్ మహిళ లు సంపాదిస్తున్నారు, వాళ్ల కెరియర్ లో ఎదుగుతున్నారు, మల్టీ టాస్టింగ్ చేస్తున్నారనీ, చెప్పాలంటే ఈ మల్టీ టాస్కింగ్ వల్ల మహిళ చాలా స్ట్రెస్ కి గురవుతున్నారన్నారు. మహిళలకి ఆ స్ట్రెస్ ని రెడ్యూస్ చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కూడా మెడిటేషన్ చేయాలని జ్యూస్ లు ఎక్కువగా తీసుకొని వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారు కానీ వారి యొక్క ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తున్నారని, మహిళల ఆరోగ్యం దెబ్బతింటే కుటుంబం మొత్తం చిద్రమవుతుందనీ, మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకుని హెల్తీ ఫుడ్ తీసుకోవడం ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ తీసుకోవడం అండ్ ఎక్సర్సైజ్ చేయడం వల్ల చాలా మంది మహిళలు ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. ప్రతి ఆరోగ్యంగా, మనోస్థైర్యం తో ముందుకు వెళ్లాలన్నారు.

తదనంతరం కార్యక్రమంలో అనేక రంగాల్లో బహుళ పాత్రలో రాణించిన మహిళలను ఎంపిక చేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమం గత పది సంవత్సరాలుగా ఎన్నో మైలురాల్లను సాధిస్తోందనీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్విజ్ ప్రోగ్రాములు, ఆటపాటలతో కూడుకున్న కార్యక్రమాలు జరిపారు. ముఖ్యంగా డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ను చిన్నపిల్లలు చాలా చక్కగా ప్రదర్శించారు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.






## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ లు మరియు సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లు అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని డబ్బులు వృదా చేసుకోకుండా వినియోగించుకోవాలన్నారు. తదుపరి కమలమ్మ అనే ప్రెగ్నెంట్ లేడీ రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రి కి పంపిస్తే అక్కడ సిబ్బంది, వచ్చిన పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే తప్పకుండా ఉత్తీర్ణులవుతారని ప్రీఫైనల్ పరీక్షలు ఎలా వ్రాస్తున్నారని ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రాస్తున్న పరీక్షలను స్వయంగా పరిశీలించి విద్యార్థులు వ్రాసిన తప్పులను సరిదిద్ది అర్థమయ్యేలా చెప్పారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు.పదవ తరగతి అనేది చదువులో మొదటి మెట్టు అన్నారు. తదుపరి ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుని లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించి , గణితం , ఫిజిక్స్ సబ్జెక్టుల పై ఎక్కువ శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచే విధంగా చూడాలన్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు ముందు ఒకటికి రెండు సార్లు చదివి వ్రాస్తూ ప్రాక్టీస్ చేయాలని,మంచి మార్కులు సాధించి తలిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.అనంతరం బొందుగుల మండలం లోని పల్లె దావఖానాను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు, ఓ.పి రిజిస్టర్ లను పరిశీలించి , విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మానస ఎం ఎల్ హెచ్ పి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక నిర్ణయం తీసుకున్న మీనాక్షీ నటరాజన్

కాంగ్రెస్ నేతలను మూడు కేటగిరీలుగా విభజించిన కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్.. మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉన్నవాళ్లు ఒక గ్రూప్.. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు రెండో గ్రూప్.. అధికారంలోకి వచ్చాక పార్టీలో చేరినవారు మూడో గ్రూప్.. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఉంటుందని తెలిపిన మీనాక్షి నటరాజన్.. తెలంగాణ ఇన్చార్జ్ ఏఐసిసి జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ నిర్ణయం స్వాగతిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృందం మేము కూడా ఒక లీస్ట్ తయారుచేసి మీనాక్షి నటరాజన్న గారికి అందజేయడం జరుగుతుంది. తెలంగాణ వచ్చినప్పటి నుండి 2014 నుంచి ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీలో పార్టీ పరంగా పార్టీ నిర్దేశించిన కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన వారిని గుర్తించి త్వరలో మేము కూడా అందరం కలిసి వినతిపత్రం అందజేస్తాం అంటున్నారు.

## మీనాక్షి నటరాజన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### సీనియర్ నగర కాంగ్రెస్ నాయకులు గౌరపల్లి రమేష్

బేగంపేట మార్చి 6 : తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని నేతలను మూడు కేటగిరీలుగా విభజించాలన్న నిర్ణయాన్ని తాము కాంగ్రెస్ పార్టీ తరఫున స్వాగతిస్తున్నామని సీనియర్ నగర కాంగ్రెస్ నాయకులు గౌరపల్లి రమేష్ అన్నారు. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీలో ఉన్న వారిని ఒక గ్రూపు, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారు రెండో గ్రూపు, ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలోకి వచ్చిన వారిని మూడో గ్రూపుగా విభజించామని మీనాక్షి నటరాజన్ పేర్కొనడాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని అన్నారు. పార్టీ నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ఆయనేతలకు ప్రాధాన్యత ఇస్తారని ఆమె అనడం సరైన చర్య అని రమేష్ పేర్కొన్నారు. పదవులు లేకున్నా, పార్టీ అధికారంలో లేకున్నా ,మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పలు అవమానాలు ఎదుర్కొని కేసులకు సైతం భయపడకుండా వెనుకడుగు వేయకుండా ఉన్ననాయకులు ,కార్యకర్తలను తాము అభినందిస్తున్నామన్నారు. మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నీతి నిజాయితీ గల నాయకుడు
# గుమ్మడి నర్సయ్యకు ఇచ్చే గౌరవం ఇదేనా?

## రాష్ట్ర పీడీఎస్యు సహాయ కార్యదర్శి వెంకటేష్



ఖమ్మం , మార్చ్ 6 ( వాయిస్ టుడే): రాజకీయాల్లో పదవులు రాగానే గర్వం పెరుగుతుందని అందరూ అంటూ ఉంటారు. ఈ మాటలు ఊరికే అనడం లేదు. ప్రస్తుత రాజకీయ ముఖచిత్రం అలాగే ఉంది. ఇది కాదనలేని వాస్తవం. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తే చాలు తరాలకు తరగని ఆస్తిని కూడగట్టుకుంటున్న సందర్భాలను మనం చూస్తూనే ఉన్నాం. ఒక్కసారి ప్రజాప్రతినిధి అయితే చాలు కోట్లు గడిస్తున్నారు. ఆయన మాత్రం ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా చిల్లిగవ్వ కూడా సంపాదించుకోలేదు. నేటికీ వ్యవసాయ పనులు చేసుకుంటూ.. విప్లవోద్యమ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రజల్లో నాలుకలా మెదలుతున్నారు. ఇంత సాదారణ జీవితాన్ని గడుపుతున్న ఆయన ఎవరో కాదు.. గుమ్మడి నర్సయ్య. అప్పుడెప్పుడో తెలంగాణ సాయుధపోరాటాన్ని నడిపిన రావి నారాయణరెడ్డి అసెంబ్లీకి రిక్షాలో వెళ్లేవారని విన్నాం. గుమ్మడి నర్సయ్య కూడా అంతే ఎక్కడో ఓ మూలనున్న ఖమ్మం జిల్లా ఇల్లందు నుంచి అసెంబ్లీకి ఎర్రబస్సులో వచ్చేవారు. ఇతర పనులపై హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఆయన జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ఐదు రూపాయల భోజనం తింటూ కనిపిస్తుంటారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం సాధారణ జీవితాన్నే గడిపారు. బస్సులు, రైళ్లలో హైదరాబాద్ వచ్చి ఆటోలో అసెంబ్లీకి వెళ్లడం, పార్టీ ఆఫీస్‌లోనే బస చేయడం ఆయనకు అలవాటు. అలాంటి నేత.. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా మూడుసార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ప్రయత్నించారు. కానీ, ఒకసారి కూడా సీఎం కనికరించలేదు. ఒక రోజంతా జూబ్లీహిల్స్ అధికారిక నివాసం వద్ద.. సెక్రటేరియట్ దగ్గర.. చివరకు ఆయన ఇంటి వద్ద మరోసారి పడిగాపులు గాసినా. రేవంత్‌రెడ్డి కాన్వాయ్‌లో వెళ్తుంటే. నర్సయ్య గారు దీనంగా ఆయన వంక చూస్తున్నా కూడా సీఎం చూసీచూడనట్టు వెళ్లిపోవటం అయ్యో.. పెద్దమనిషిని ఎండల తిప్పిస్తవా? ప్రజా సమస్య మీదనే వచ్చారుగా.. ఒకసారైనా అవకాశం ఇస్తే ఏమైంది?' సామాజిక మాధ్యమాల్లో అనేక ప్రశ్న లు వైరల్ అవుతున్న దృశ్యం నరసయ్య జీవిత చరిత్ర తెలిసినవారి మనస్సును కలుకుమనినిపించిందనే చెప్పాలి.

### భూముల సమస్యను ప్రస్తావించేందుకు

నిజానికి గుమ్మడి నరసయ్య భూముల సమస్యను ప్రస్తావించేందుకు, చెక్ డ్యామ్ అవసరాన్ని, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలల్లోని సమస్యలను సీఎం ని కలిసి విన్నవించేందుకు గుమ్మడి నరసయ్య అనేక మార్లు ప్రయత్నించారు. కానీ సీఎం ని కలిసేందుకు. గుమ్మడి నర్సయ్యతనకు తెలిసిన నాయకులు, అధికారులకు ఫోన్ చేస్తే రమ్మంటున్నారు తప్ప, సీఎం ను కలిసే అవకాశాన్ని మాత్రం కల్పించడం లేదు?సీఎంను కలిసేందుకు సెక్రటేరియట్ కె కాదు.. కాదు.. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లానని, రమ్మంటేనే తాను వెళ్లారని, వెళ్లాక అందరూ నమస్తే కొట్టేవాళ్లేగాని, లోపలికి పంపేవాళ్లు లేరని, ప్రజా సమస్యల పై వెళ్లే తనలాంటివారితో మాట్లాడేందుకు సీఎంకు ఓపిక లేదా..?లేక ఇష్టం లేదా..?



ప్రభుత్వం ఉన్నది ప్రజలకోసం కాదా..?. ఎవరికోసం అని నరసయ్య ఇది చాలా దారుణమని, తన ఆవేదనను ప్రసారమాధ్యమాల నందు వ్యక్తపరచడం మీడియా లో నేడు అతి పెద్ద వార్తగా మారింది.

### రోజంతా ఎండలో నిలబడ్డా..

సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు హైదరాబాద్ వెళ్లిన రోజుల తరబడి ఎండలో వేచి చూసినప్పటికీ ఆయన్ను కలిసేందుకు సీఎం అంగీకరించలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజరవర్గంలో పోడు భూములపై గిజనులకు హక్కులు కల్పించాలని, సీఎం ప్రకటించిన రైతు భరోసా డబ్బులు ఇప్పటి వరకు ఖాతాల్లో పడలేదని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావటం లేదని రిప్రజెంటేషన్ ఇచ్చేందుకు తనకు పరిచయం ఉన్న అధికారుల ద్వారా సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించగా సీఎం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఉన్నట్టు తెలియటంతో అక్కడికి వెళ్లారు. మధ్యాహ్నం లేదా సాయంత్రం లోపు సీఎం కలిసే అవకాశం ఉందని సిబ్బంది చెప్పడంతో రోజంతా ఎండలోనే నిలబడి వేచిచూశారు. కానీ, సీఎం ఆయన్ను కలిసేందుకు అనుమతించలేదు.

తనకు పరిచయం ఉన్న అధికారులతో సీఎం కార్యాలయానికి ఫోన్ చేయించి సమాచారం తెలుసుకోగా. ఏ సమయంలోనైనా సీఎం పిలవచ్చనే ఆశతో రోజంతా సెక్రటేరియట్ గేట్ బయటే పడిగాపులు కాచారు. దినం గడిచింది కానీ, సీఎం నుంచి పిలుపు రాకపోవడంతో ఆయన నిరాశతో వెనుదిరిగారు. మరోసారి సీఎం నివాసం జూబ్లీహిల్స్‌కు వెళ్లి ఆయన్ను కలిసేందుకు ప్రయత్నించారు. ఎండలో గంటల తరబడి బయట వేచిచూసినప్పటికీ నర్సయ్యను లోపలికి అనుమతించలేదు. సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్తున్న ముఖ్యమంత్రిని గమనించిన గుమ్మడి నర్సయ్య సీఎం కాన్వాయ్‌కి ఎదురెళ్లినా.. చూసీచూడనట్టుగా వెళ్లటంతో తీవ్ర అవమానంతో గుమ్మడి నరసయ్య వెనుదిరిగారు.

### ప్రజల మధ్యే అతి సామాన్య జీవితం..

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం టేకుల గూడెం గ్రామానికి చెందిన గుమ్మడి నర్సయ్య సర్పంచ్‌గా మొదలైన రాజకీయ జీవితం, సీపీఐ ఎంఎల్ పార్టీ విప్లవ రాజకీయాల్లో రాష్ట్ర నాయకుడిగా, ఇల్లెందు నియోజకవర్గం నుంచి ఎనిమిది సార్లు పోటీ చేసి.. 1983, 1985, 1989, 1999, 2004లో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. హంగు, ఆర్భాటాలకు తావులేకుండా తన పదవీ కాలమంతా ప్రజల మధ్యే గుమ్మడి నర్సయ్య గడిపారు. ఇప్పటికీ ఒక సామాన్య జీవితం గడుపుతున్నారు. ఖమ్మం ఏజెన్సీతో పాటు గోదావరి అవతల నక్సల్స్ ప్రాభల్యం ఎక్కువ. దీన్ని పరిగణలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం నర్సయ్యకు ఇద్దరు గన్‌మెన్లను కేటాయించింది. గన్‌మెన్లను వద్దని చెప్పి వారించిన ధైర్యశాలి నర్సయ్య. ఆయనకు ఎమ్మెల్యే భృతి కింద వచ్చిన మొత్తాన్ని కూడా పార్టీని నడిపించడానికి ఇచ్చారని అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఇప్పటికీ ఆయన వ్యవసాయం మీదే ఆధాపడుతూ జీవనం గడుపుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో రెండుసార్లు ఓడిపోయారు. అయినా పార్టీని అంటిపెట్టుకుని, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేస్తూ ప్రజలతోనే జీవిస్తున్నారు నర్సయ్య. ఓటమి చెవి చూసిన నేతలు పార్టీలు మారుతూ ఉంటారు. కానీ నర్సయ్య మాత్రం అదే పార్టీ, అదే ఎర్రజెండా నీడలోనే ఉన్నారు. 25 ఏళ్లు ఎమ్మెల్యేగా చేసినప్పటికీ ఏనాడు కూడా అవినీతిని దరిచేరనివ్వని నిజాయితీగల నాయకుడు.

### ఎవరు ఇంతలా అవమాన పరచలేదు!!

ఎన్టీ రామారావు కొత్తగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రోజే ఇల్లెందులో ఎమ్మెల్యేగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ తరపున గుమ్మడి నర్సయ్య గెలిచారు. అలా మొత్తం ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నర్సయ్య కు ఆనాడు ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి, రోషయాలు ముఖ్యమంత్రులుగా ఉన్న రోజుల్లో ఆయనకు ఏ క్షణమైనా అపాయింట్మెంట్ దొరికేది. రేవంత్ రెడ్డి ఏదైతే దొరల పాలన అని కెసిఆర్ ను విమర్శించారో అదే ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా గుమ్మడి నర్సయ్య అనేక సార్లు అపాయింట్మెంట్ ప్రయత్నించినా అపాయింట్మెంట్ ఇవ్వ లేదు. 2009 లో వైఎస్ రాజశేఖరరెడ్డి రెండో సారి గెలిచినప్పుడు ఇల్లెందులో గుమ్మడి నర్సయ్య

ఓటమి పాలయ్యారు. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖరరెడ్డి ని కలిసేందుకు గుమ్మడి నర్సయ్య వెళ్ళగా రాజశేఖరరెడ్డి లేచి నిలబడి ఎదురుగా వెళ్లి నర్సన్నా! నీవు ఓడిపోవడం ఏందన్నా!! అంటూ ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. మీలాంటి వాళ్ళు అసెంబ్లీలో ఉండాలంటూ రాజశేఖరరెడ్డి అనాడు తన రాజకీయ హుందాతనాన్ని ప్రదర్శించారు. ఇది కదా నాయకుడి హుందాతనం, రేవంత్ రెడ్డి గారూ.... గుమ్మడి నర్సయ్యకు అపాయింట్మెంట్ ఇస్తే మీకు పోయేది ఏమిటి?

కేసీఆర్ దర్శనం కోసం గద్దర్ పడిగాపులు కాసిన ఘటనను వివాదం చేసిన మేధావులు సీఎం నివాసం వద్ద ఫుట్ పాత్ పై గుమ్మడి నర్సయ్య నిరీక్షిస్తున్న ఫోటో పై ఎందుకు ఆసమానం,నోరెత్తడం లేదని ప్రశ్నిస్తోంది. ఏది ఏమైనా గుమ్మడి నర్సన్నకు సీఎంవో కార్యాలయమే లేదా, సీఎం స్పందించాల్సిన అవసరం ఉంది. నామోషీగా భావించకుండా ఇల్లెందు. సమీపంలోని గుమ్మడి నర్సయ్య స్వగ్రామం లేకులగూడేనికి ప్రభుత్వ వాహనాన్ని పంపి గుమ్మడి నర్సయ్యను కలిసే అవకాశాన్ని సీఎం రేవంత్ కల్పిస్తే ప్రజల్లో కాంగ్రెస్ పాలనపట్ల ఒకింత గౌరవం పెరుగుతుందని, లేదంటే కేసీఆర్ హయాంలో ప్రజాగాయకుడు గద్దర్ కు జరిగిన అవమానపు ఘటన తరహాలోనే ఆదివాసీ గిరిజన గుమ్మడి నర్సయ్యకు జరిగిన అవమానపు, ఉదంతమూ రేవంత్ పాలనలో ఎప్పటికీ చెరగని మచ్చలగా మిగిలిపోతుంది.



## ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

ముదిగొండ మండలం మార్చి 6 వాయిస్ టుడే : ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలోమీటర్లు (ముదిగొండ పట్టణ పరిధిలో) ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజ్, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందుకు గాను 28 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆ పనులకు ముదిగొండ మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, సీపీ సునీల్ దత్,తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థులకు మహర్దశ

**మంత్రి తుమ్మల కృషితో బీసీ హాస్టల్ భవనాలు**

**ఖమ్మంలో 3 భవనాలకు సర్కారు గ్రీన్ సిగ్నల్**

**ఒక్కో భవన నిర్మాణానికి రూ .3 కోట్లు చొప్పున రూ. 9 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు**

**ఆధునిక హంగులతో సరికొత్త భవనాల నిర్మాణం**

**త్వరలో శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల**



ఖమ్మం బ్యూరో, మార్చ్ 6 ( వాయిస్ టుడే): జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిధిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు.

మంత్రి తుమ్మల పేరు వింటేనే అభివృద్ధికి చిరునామాగా మారిపోయింది. తుమ్మల అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తుమ్మల నానుడిగా మారిపోయింది. ఎక్కడ అభివృద్ధి అవసరం ఉంటే అక్కడ తుమ్మల ఉంటారని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చెబుతోంది. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఒక్కో భవనానికి రూ.3 కోట్లు...

ఖమ్మం నియోజకవర్గంలో అత్యాధునిక హంగులతో నిర్మించనున్న బీసీ వెల్ఫేర్ భవనాలకు ప్రభుత్వం 9 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఒక్కో భవనానికి రూ. మూడు కోట్ల చొప్పున మంజూరయ్యాయి. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెంలో బిసి బాయ్స్ హాస్టల్స్, ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల బీసీ బాయ్స్ హాస్టల్-1, ఖమ్మం నగరంలోని జహీర్ పురాలోని బీసీ బాయ్స్ హాస్టల్-2 కు నూతన భవనాలు మంజూరయ్యాయి. ఈ మూడు భవనాలను ఆధునిక హంగులతో సరికొత్త సాంకేతిక పద్ధతులతో నిర్మించనున్నారు. వీటి నిర్మాణానికి మంత్రి తుమ్మల త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. నూతన భవనాల నిర్మాణంతో బీసీ విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే నూతన మెనూ తో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాంకేతిక హంగులతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటి నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు చేస్తున్నారు. బీసీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రగతి బాటలు వేసేలా మంత్రి "తుమ్మల"కృషి చేయనున్నారు.



## ఆపదనిస్తులకు శిక్షణ కార్యక్రమం

ఖమ్మం, మార్చి 6 ( వాయిస్ టుడే): మహిళాప్రాంగణం, టేకులపల్లి, ఖమ్మం నందు ఆపదమిత్ర వాలింటీర్లకు జిల్లా కలెక్టర్, ఆద్వర్యంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో వరదలు, ముంపులు పెనుప్రమాదాలు ఎవైనా సంభవించినప్పుడు ఆపదలో ఆదుకోవడానికి ఆపదమిత్రలుగా తీసుకోవటం జరిగినది. శిక్షణాకార్యక్రమంను జిల్లా కలెక్టర్, ఆదేశానుసారంనిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్, పోలీస్, ఫిషరీష్ మరియు విపత్కర సమయాలలో ఆదుకొనే సంబదిత లైన్ డిపార్ట్మెంట్లు వారి వారి శిక్షణా కార్యక్రమాలను వాలింటీర్లకు చెప్పటం జరుగుతుంది.




## వెల్ఫేర్ హాస్టల్ పిల్లలకు ఆటల పోటీలు

**భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల భాగంగా కల్లూరు ఎస్సీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ పిల్లలకు ఆటల పోటీలు,**

**సత్తుపల్లిలోని గవర్నమెంట్ హాస్పిటల్ పిసీ & పిఎన్ డి టి డ్రైవ్**

ఖమ్మం, మార్చి 6 ( వాయిస్ టుడే): జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి. సమ్రీన్ వారి సిబ్బంది భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు





లోని ఎస్సీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో పిల్లలకు ఆటల పోటీలు వాలీబాల్ , కోకో పోటీలు నిర్వహించారు అనంతరం సత్తుపల్లి లోని గవర్నమెంట్ హాస్పిటల్ పిసీ & పిఎన్ డి టి డ్రైవ్ బేటి జన్మోత్సవ కార్యక్రమం నిర్వహించి ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ , ఫ్రూట్స్ ఇచ్చి సత్కరించడమే కాకుండా గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపిసీ & పిఎన్ డి టి చట్టం పైన హాస్పిటల్స్ సిబ్బందికి మరియు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ పి ప్రమీల , ఎస్ఎఫ్ఎల్ కె సతీష్, సత్తుపల్లి డాక్టర్ హెడ్ నర్స్ , ఏఎన్ఎం, కల్లూరు ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ సిబ్బంది పాల్గొన్నారు.



## తాసిల్దార్‌ను విధుల నుండి తొలగించాలి

### -జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత

ఖమ్మం, మార్చి 6 ( వాయిస్ టుడే ): అంబేద్కర్ యువజన సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను తాసిల్దార్ వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖమ్మం డిఆర్ఓ ని, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్య నారాయణ ని కలిసి వినతి పత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తహసీల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోని శాశ్వతంగా వారిని విధుల నుండి తొలగించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదర్ల రాములు, తుడుం దెబ్బ జిల్లా నాయకులు తాటి పాపారావు, అంబేద్కర్ యూత్ జిల్లా అధ్యక్షులు డి.అశోక్, పాయం వెంకటేశ్వర్లు, ఎమ్.నగేష్ జి.కార్తీక్ తదితరులున్నారు.



## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో
## ం

శంకరపట్నం, మార్చి 06 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన కుర్రే రమ-రాజయ్య కుమార్తె వివాహం,మెట్‌పల్లి గ్రామానికి చెందిన బాకారపు స్వరూప-ప్రభాకర్ కుమార్తె వివాహాలకు కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డైరీ అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ రెడ్డి ఐలయ్య, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు వెదజల్లారు

### యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్, మార్చి 06 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలను నైతికంగా తన విజయంగా భావిస్తున్నానని స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తెలిపారు.తాను నామినేషన్ వేసినప్పటి నుండి కాంగ్రెస్ నేతలు తనపై ఒత్తిడి తీసుకొచ్చారని,నామినేషన్ వెనక్కి తీసుకోవాలని ఫోన్ కాల్స్ చేశారని ఆరోపించారు.అయినప్పటికీ తాను అలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా పోటీలో నిలిచినట్లు వివరించారు.ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రలోభాలకు పాల్పడి, తమ ఓటర్లను డబ్బుతో మభ్యపెట్టినట్లు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ట్రస్మా సంఘం నాయకులను ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు, ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. ఓటుకు నోటు కల్చర్ ను ప్రోత్సహించడం సరికాదని, ఇలా ఎన్నికలు నిర్వహించే కంటే ప్రభుత్వమే నేరుగా ఎమ్మెల్సీ పదవులను అమ్మితే, ప్రభుత్వ ఖజానాకు కొంత ఆదాయం వచ్చినట్లవుతుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా స్పందించి గూగుల్ పే, ఫోన్ పే లాంటి ఆన్‌లైన్ లావాదేవీలను పరిశీలించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని యాదగిరి శేఖర్ రావు డిమాండ్ చేశారు.ఈ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, కస్తూరిబా గురుకుల కాంట్రాక్ట్ టీచర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని,వారికి హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ వంటి వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరుతూ,తాను ప్రజా సమస్యలపై తన గళం వినిపిస్తూనే ఉంటానని, పట్టభద్రులకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడుతానని యాదగిరి శేఖర్ రావు తెలిపారు. తాను ప్రజల పక్షవాది అంటూ, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.




## పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించాలి

**ఫీజుల పేరిట విద్యార్థులను వేదిస్తున్న**

**జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలి**

**వామపక్ష విద్యార్థి జిల్లా కమిటీలు**

కరీంనగర్, మార్చి 06 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుందని విద్యార్థులు,తల్లిదండ్రులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నది. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న సమయంలో ఎలాంటి ఫీజులు లేవని, ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి,తీరా జాయిన్ అయ్యాక మెరిట్, ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల నుంచి అక్రమంగా కళాశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నది. మెరిట్ విద్యార్థులు ఫ్రీ సీటుసాధించి జ్యోతిష్మతిలో చేరితే ఫీజుల గురించి ఒత్తిడి చేస్తుండడంతో,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు.కావున పై విషయంలో విచారణ జరిపించి జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని,విద్యార్థులకు న్యాయం చేయగలరని వారు డిమాండ్ చేశారు. అదనపు భారం విద్యార్థులపై యజమాన్యం మోపకూడదు విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు అని వారిని ఫీజులు కడితేనే మిడ్ ఎగ్జామ్ కి అనుమతిస్తాం అని విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నారు కావున ఇప్పటికైనా యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది కావున కలెక్టర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దన్గర్వాడీ పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్



కరీంనగర్, మార్చి 06 (వాయిస్ టుడే): వంకమ్మతోటలోని దన్గర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం ధన్గర్ వాడి పాఠశాల 8వ తరగతి విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని,బాగా చదువుకోవాలని సూచించారు.అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు.అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్‌దే

**ఓటమి మరింత బాధ్యతను పెంచింది**

**కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తాను**

**మీడియా సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



కరీంనగర్, మార్చి 06 (వాయిస్ టుడే): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెక్నికల్ గా తాను ఓడిపోయినప్పటికీ నైతిక విజయం మాత్రం తనదేనని పట్టబద్రులంతా తనకు అండగా నిలిచి ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా పార్టీలో మరింత చురుకుగా పని చేస్తానని,పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తానని వెల్లడించారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని, పార్టీ ప్రక్షాళనకు తనవంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసికట్టుగా పని చేసేలా కృషి చేస్తానన్నారు.చెల్లుబాటు కానీ ఓట్లు11శాతం 28686 ఓట్లు తన ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.చెల్లుబాటు కానీ పదివేల ఓట్లు తనకు వచ్చేవేనని వెల్లడించారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారాన్ని పట్టభద్రులు పట్టించుకోలేదని ఓటర్లు మాత్రం తనకు మద్దతు పలికారని వెల్లడించారు. టెక్నికల్ గా తాను ఓటమి పాలైనా నైతికంగా తానే విజయం సాధించానని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు,అల్ఫోర్స్ కుటుంబ సభ్యులకు సిపిఐ సిపిఎం టీజేఎస్ వివిధ కుల సంఘాల నాయకులకు మరియు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు ముందు 42 నియోజకవర్గాల్లో పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుకు రేపటి నుంచే నా కార్యాచరణ ఉంటుందని, అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంచేస్తానని తెలిపారు.చొప్పదండి, వేములవాడ, సిరిసిల్లలో కాస్త వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు. చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని, 50 శాతం ప్లస్ వన్ ఓటు రాకపోయినా విజేతనుఎలా ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తానని పార్టీలో స్తబ్దత నెలకొందని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచేందుకు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

## ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారు

**మార్చి 8న కరీంనగర్ ర్యాలీ ని విజయవంతం చేయండి.**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్**



తిమ్మాపూర్, మార్చి 06 (వాయిస్ టుడే): కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, మోడీ ప్రభుత్వ పాలనపై విశ్వాసంతో ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్ పేర్కొన్నారు.ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలవడంతో తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ కేంద్రంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కూడా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు. నిరుద్యోగుల విషయంలో, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. మండలిలో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్లకు ధన్యవాదములు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాను చాటాలని కోరారు.ఉత్తర తెలంగాణ పరిధిలో రెండు ఎమ్మెల్సీలను గెలుచుకొని ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఏదిగామని అందుకే కార్యకర్తల సత్తాను ప్రభుత్వానికి తెలిసేలా మార్చి 8న కరీంనగర్‌లో నిర్వ హించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,ఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఉప్పులేటి జీవన్, కానుగంటి మధుకర్ రెడ్డి, కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్,సిరిసిల్ల నర్సయ్య,రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్, వీణవంక అంజి, సుతేష్ పాల్గొన్నారు.

### ఎంపీడీవో కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 6బీ బోయినపల్లి ఎంపీడీవో బీమా జయశీల నర్సింగారావు దంపతుల కుమారుడి వివాహం కరీంనగర్ వి కన్వెన్షన్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శంకరపట్నం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం



మాణకొండూర్, మార్చి 06 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్ మరియు వంకాయగూడెం గ్రామాల మధ్య జాతీయ రహదారి 563పై రోడ్డు ప్రమాదం జరిగింది. హనుమకొండకు వెళ్తున్న గుడిపాటి భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు అదుపుతప్పి ముందుగా ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనతో ఆటో అదుపుతప్పి ఒక ద్విచక్ర వాహనాన్ని గుద్దింది. అంతేకాదు,ఇన్నోవా కారు అదుపు తప్పి పల్టీలు కొడుతూ,మరో టాటా ఏస్ ప్యాసింజర్ వాహనాన్ని ఢీకొట్టి రోడ్డుకు అవతల బోల్తాపడింది. కారులో ఉన్న ఆరుగురు సురక్షితంగా బయటపడగా,ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు, ద్విచక్ర వాహనదారుడికి స్వల్ప గాయాలు అయ్యాయి.ప్రమాద సమాచారంతెలుసుకున్న బ్లూ కోర్టు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## భారతీయ జనతా పార్టీ కొత్తపెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

కరీంనగర్ రూరల్, మార్చి 06 (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ కొత్త పెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బావు పేట గ్రామం లోని ప్రధాన రహదారిపై టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ పట్టభద్రులు టీచర్స్ బిజెపి అభ్యర్థులను గెలిపించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశాన్ని వివిధ రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపిస్తూ ప్రపంచానికి భారత్ ఒక దిక్సూచిగా నిలిచింది అని అన్నారు ఈ కార్యక్రమంలో కడార్ల రతన్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, వేముల అనిల్ కుమార్, బైరెడ్డి వంశీ, ఇల్లందుల ఆనంద్, మీరు మల్లేశం పోర్తి అనిల్ ,శ్రీకాంత్, గంగారం, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తిరుగులేని శక్తిగా బిజెపి

**బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ**

**కాంగ్రెస్ కౌంట్ డౌన్ మొదలైంది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, మార్చి 06 ( వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్ , అదిలాబాద్, నిజామాబాద్ , మెదక్ పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు చారిత్రకమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున చేపట్టబోయే విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ముఖ్య నేతల తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు. బిజెపికి ఈ ఎన్నికల్లో అండగా నిలిచిన టీచర్స్,పట్టభద్రుల కు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడిందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలు మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కి,అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రధానంగా ఉద్యోగులు, పట్టబద్రులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని , అందుకే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చారన్నారు.బిజెపిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఏకమై, అనేక కుట్రలు కుతంత్రాలు చేసి, విచ్చలవిడి డబ్బులు పంపిణీ చేసిన ఆ రెండు పార్టీలకు గుణపాఠం వచ్చే విధంగా టీచర్స్ పట్టభద్రులు తీర్పు ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంటర్ మొదలైందని, తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందన్నారు. శనివారం రోజున కరీంనగర్ లో బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిధులుగ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీ శనివారం రోజున మధ్యాహ్నం 3:00కు కరీంనగర్లోని వైశ్య భవన్ నుండి ప్రారంభమై తెలంగాణ చౌక్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీని బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు బోడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ ,సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాడ వెంకటరెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, రంగు భాస్కరాచారి,సాయిని మల్లేశం, కళ్లెం వాసు దేవ రెడ్డి, కోశాధికారి వైద రామానుజం, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, అలివేలు సమ్మిరెడ్డి, బండ రమణారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , నాయకురాలు శిల్ప వేదం , ఎస్సీ, ఎస్టి మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, కట్టరాజు, వివిధ మండలాల అధ్యక్షులు, జోన్ అధ్యక్షులు,ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ పట్టాభిషేకానికి వచ్చిన భక్తులకు

# ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 6: శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఏరు ఫెస్టివల్ విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని,ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్ దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కల్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్నహాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పొలాలకు సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వానిదే

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో 9వ ప్యాకేజీ కెనాల్ కు నీటిని అందించే బాధ్యత ప్రభుత్వానిదే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మల్కపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజీ కెనాల్ లో నీటిని పరిశీలించి రైతులతో మాట్లాడారు. గత 15 రోజుల నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అధికారులతో మాట్లాడి కెనాల్ కు నీటిని విడుదల చేయగా ప్రస్తుతం రైతులు కరెంటు మోటార్లు అమర్చి నీటిని తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్య మానేరు నుండి 0.5 టిఎంసిల నీటిని మల్కపేట రిజర్వాయర్ కు పంపింగ్ ద్వారా వస్తుందని అదే నీటిని 9వ ప్యాకేజీ కెనాల్ ద్వారా వరి పొలాలకు నీరు వస్తుందన్నారు నెల రోజులపాటు నీరు అందించి పొలాలను కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ అబద్దాల వీడియోలు సృష్టిస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మాస్పూర్, కిస్టు నాయక్ తండా, రాజన్నపేట, దేవుని గుట్ట తండా, బాపురుపల్లి తండా, తిమ్మాపూర్, గొల్లపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కొంతమంది వ్యక్తులు పని కట్టుకొని నీళ్లు వస్తలేవని షట్టర్లను దించారని మధ్య మానేరు నుండి పంపింగ్ జరుగుతలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రైతులతో కలిసి అక్క పల్లి బుగ్గ రాజేశ్వర స్వామి నుండి మలకపేట రిజర్వాయర్ షట్టర్ల వరకు పరిశీలించడం జరిగిందన్నారు. రైతులెవరు అధైర్యపడవద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు మలకపేట రిజర్వాయర్కు వెళ్లి నీటి పంపింగ్ ను పరిశీలిస్తూ తొమ్మిదవ ప్యాకేజీ కెనాల్కు నీటి విడుదలను కూడా చూస్తున్నారని అన్నారు. వారికి రైతుల పక్షాన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, డైరెక్టర్లు చెట్పల్లి బాలయ్య, గణపతి, మిండేటి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు చెన్నిబాబు, వంగ మల్లారెడ్డి, కొత్తపల్లి నరసింహులు, పందిర్ల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, మూర్తి అంజిరెడ్డి, బాలు యాదవ్, గంగయ్య, పరశురాములు, లక్ష్మణ్, బండారి బాల్ రెడ్డి, కల్లూరి బాపురెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, బిపేటరాజు భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలసందర్భంగా

## మహిళలకు ఆటల పోటీలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 6: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి సేవ సభ్యులకు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, ధన్బాద్ సేవా సభ్యులకు మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించిన కొత్తగూడెం సింగరేణి యాజమాన్యం గురువారం న కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, ధన్బాద్ సేవా సభ్యులకు వారి వారి సేవా సెంటర్లలో కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిఎం కార్యాలయంలో ఆటల పోటీలను ఎజిఎం (ఫైనాన్స్) కే.హనాసమత డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలన్నారు గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కొత్తగూడెం ఏరియా నందు 08.03.2025న ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు జరుగునని బహుమతుల ప్రధానం ఈ వేడుకలలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఫైనాన్స్), డిజిఎం(పర్సనల్) తో పాటు సీనియర్ పిఓ ఎం.మురళి కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ కొత్తగూడెం ఏరియాలోని సేవా సభ్యులు అలాగే కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



## డబ్బులుపంచి ఎన్నికల్లో గెలిచినా బిజెపి అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయాలి

### బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 6 : మొన్న జరిగిన ఎన్నికలలో గ్రాడ్యుయేట్లకు టీచర్లకు డబ్బులు పంచి గెలిచిన బీజేపీ టీచర్ మరియు గ్రాడ్యుయేట్ MLC అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు పంచి పట్టభద్రుల ను నిరుద్యోగులు గా తయారు చేస్తున్నారని అయన మండిపడ్డారు. తక్షణమే ఈ ఎన్నికను రద్దు చేయాలని ఎలక్షన్ కమిషన్ ను కోరారు. దీనిపై త్వరలో ఆధారాలతో ఎలక్షన్ కమిషన్ ను కలిసి పిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ రాష్ట్రం లో నిరుద్యోగులకు విద్యావంతులకు పట్టభద్రుల కు న్యాయం జరగాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ని అధికారం లోకి తీసుకురావడమే ఏకైక మార్గం అని అయన తెలిపారు. ఈ సందర్భంగా మొన్నటి ఎన్నికలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గారికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ నాయకులు అలవాల అజయ్ పెగ్గెర్ల మహేందర్ బొడ్డు రాజలింగం పెగ్గెర్ల శేఖర్ పొత్తూరి నాగరాజు ఏడపెల్లి అఖిల్ మల్లేశం తదితరులు ఉన్నారు.

## ప్రధాన పార్టీలలో వర్గ పోరు




శాయంపేట (వాయిస్ టుడే ): శాయంపేట మండలంలోని ప్రధాన పార్టీలలో వర్గ పోరు తారస్థాయికి చేరిందా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది. గతం నుండి పార్టీలో ఉన్న వారికీ ప్రాధాన్యత కొరవడిందని పార్టీ ముఖ్య కార్యక్రమాలలో తమకు సముచిత స్థానం ఉండడం లేదని కనీసం పార్టీ పెద్దలు పాల్గొంటున్న కార్యక్రమాలకు పిలవడం లేదని కొందరు బాహటంగానే చర్చించుకుంటున్నారు. అదే విధంగా ఒక ప్రధాన పార్టీలో పాత నాయకులు, కొత్త నాయకులు అనే వాదన ప్రారంభం అయిందని ప్రజల అభిప్రాయం. మండల వ్యాప్తంగా ఉన్న యువత కూడా రాజకీయాల పరంగా నిరాసక్తిగా ఉన్నట్టు తెలుస్తుంది. కేవలం రాజకీయ నాయకులు ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే యువత వైపు వస్తున్నారని అయిపోయాక ముఖం చాటేస్తున్నారని, అదే విధంగా ప్రధాన పార్టీల్లో మండల మరియు జిల్లా స్థాయి పార్టీ యువజన విభాగంలో మండలంలోని యువతకు స్థానం కల్పించడం లో ముఖ్య నాయకులు విఫలం అయ్యారని అనే వాదన బలంగా వినిపిస్తుంది. దాని కారణంగా మండల వ్యాప్తంగా చాలా మంది యువకులు ఒక జాతీయ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్టుగా తెలుస్తుంది.

### ఆశావాహుల్లో ఆందోళన

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయదలచిన చాలా మంది కార్యకర్తలలో ప్రధాన నాయకుల వర్గాల పంచాయతీ తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. మొదటినుండి ఉత్సాహవంతంగా తమ అదృష్టం పరీక్షించుకోవాలని,ఒక ప్రజా ప్రతినిధిగా సేవాలాందించాలని గెలుపుపై ధీమాతో ఉన్న ఆశవాహులు మండల నాయకుల మధ్య సంఖ్యతలేమి, వర్గ పోరు తదితర కారణాల వల్ల దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పార్టీ ముఖ్యులు కలుగజేసుకుని పార్టీ మండల నాయకులను ఐక్యం చేయాలనీ లేనిచో పార్టీలపై ప్రజల్లో మనుగడ లేకుండా పోతుందని కార్యకర్తలు కోరుకుంటున్నారు.



## జర్నలిస్ట్ రఘు మృతి బాధాకరం

### ఐ.జే.యు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి

కోదాడ మార్చి 6 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎలక్ట్రాక్ మీడియా143 కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు, జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మీడియా రంగానికి తీవ్ర లోటని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పిరెడ్డి అన్నారు. శుక్రవారం ఐజేయు ఆధ్వర్యంలో రఘు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రవటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం 20వేల రూపాయల ఆర్థిక స్థాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా రంగంలో రఘు కనపరిచిన ప్రతిభ ఎనలేనిదని కొనియాడారు.ఆయన మృతికి ఐజేయు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఐ.జే.యు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సలిగంటి మురళి, ఐ.జే.యు ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మల్లికార్జున్, శ్రీనివాస్, దామోదర్, అజయ్,కరుణాకర్, రమేష్, నాగరాజు తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో బిజెపి సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లోని బిజెపి నాయకులు టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్నా సందర్భంగా ఘన విజయం సాధించినందుకు మండలంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో ఇతర పార్టీలు గెలవలేరని నిబద్ధతగా పనిచేసే వారే ఎన్నికలలో విజయం సాధిస్తారని లక్ష్మారెడ్డి దుయ్యబట్టారు. కమలం వికసిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.





## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన పి పి ఐ డిపార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకరి వెంకటస్వామి

### సమాజ సేవలో ఎల్లవేళలా తనకు తోచినంతగా సహాయం చేస్తాను: సుంకర వెంకటస్వామి

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 6 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇటీవల మృతి చెందిన జనగాం నరేష్ కుటుంబాన్ని పిపిఐడి పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరిసత్యనారాయణ మరియు జిల్లా అధ్యక్షుడు సుంకరివెంకటస్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు ఈ సందర్భంగా పి పి ఐ డి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంకర వెంకటస్వామి మాట్లాడుతూ తాను గతంలో తన తోచిన విధంగా సమాజ సేవ చేశానని ఇకముందు కూడా చేస్తానని పట్టణంలోని ఇకముందు ఎవరికైనా తోచిన విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తాననితెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరు సత్యనారాయణ నాయకులు సూరంపల్లి రంగయ్య నెహ్రూ బాలయ్య పెసర తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### సిరిసిల్ల జిల్లా డీసీసీ సెక్రెటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు భారత్, పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ను తలపించిందని ఇది కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ అంటూ మరోసారి తన మానసిక రోగినని నిరూపించినట్లు అయ్యిందని సిరిసిల్ల జిల్లా డిసిసి సెక్రటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. అని ఈ వ్యాఖ్యలు తన మానసిక స్థితికి, రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల తన అవగాహన లేమి కి అద్దం పడుతున్నాయ్. అని ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం అన్న నీతిని మరిచి భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లతో పోల్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయనివారు పాకిస్థాన్ వాదులు అనడం బండి సంజయ్ గ బ్రెయిన్ పనిచేయడం లేదనడానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఐతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ లు గల్లంతైన బీజేపీకి న్యూ ఇయర్ గిఫ్ట్ అనాలా సంజయ్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి సీట్లు ఇస్తే ఏసీ కాన్వాయ్ ల్లో తిరుగుడూ ఓర్రుడు తప్ప తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేద అని ఎమ్మెల్యే గా ఓడిపోతే ఎంపీ గా గెలిపించి కడుపులో పెట్టుకున్న కరీంనగర్ కు, తెలంగాణకు మీరు చేసిందేమిటో ఆత్మ పరిశీలన చేసుంటే మంచిది అన్నారు. తెలంగాణ కు కేంద్ర మంత్రి అమిత్ షా వచ్చిన ప్రతిసారి చెప్పులు మోయడం తప్ప మీరు చేసిందేం లేదు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మోడీ పై విశ్వాసం తో ఓటు వేశారని అంటున్న సంజయ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో మోడీ భారత్ లో లేరా పాకిస్థాన్ లో వున్నారా? మోడీ ని విశ్వసించ లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంజయ్ అతితెలివి ప్రదర్శనలు బంజేసి బండి పోతే బండి కారు పోతే కారు లాంటి జేమ్స్ బాండ్ మాటలు ఆపి తెలంగాణ కు కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తే మంచిది. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం మొదలుకుని నేటి వరకు దేశం కోసం రక్తాన్ని ధార పోసిన పార్టీ కాంగ్రెస్, దేశ ప్రజాస్వామ్య పునాదులను పరిరక్షించే పార్టీ కాంగ్రెస్ అన్నది జగద్విదితం. దేశభక్తి అంటే కాంగ్రెస్ పార్టీ కణ కణంలో ప్రవహిస్తుంది కానీ బీజేపీ కి భుజాలపై కండువాల్లో మాత్రమే ప్రకటిస్తుంది. ఇది అర్థం కావడానికి మీ జీవితం సరిపోదు సంజయ్ అని అన్నారు.



## ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించడంతో బీజేపీ సంబరాలు

### ఆనందోత్సవాలతో టపాసులు పేల్చి స్వీట్లుతినిపించుకున్న బిజెపి కార్యకర్తలు

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 6 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందడంతో మండల బిజెపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు మరియు పరస్పరం సీట్లు తినిపించుకొని ఆనందంగా సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేసిన ప్రతి పట్టభద్రుడికి పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేశారు అంతేకాకుండా పట్టపదుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని మరియు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో దేశంలో బిజెపి పార్టీ గాలివీస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో 2029 లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇప్పటికే యువత నిరుద్యోగులు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటున్నారని అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ ద్వారానే అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలియజేశారు అంతేకాకుండా ప్రజలందరి సహకారంతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ధీమాగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్ మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ మాజీ ఎంపిటిసి బాణాల జయలక్ష్మి పట్టణ కార్యదర్శి తగరపు లక్ష్మణ్ అనంతస్వామి పోలవేణి శ్రీనివాస్ మల్లేష్ బొమ్మ గాని జగన్నాథం నార్లపురం సత్యం భూతగడ్డ బాలరాజు కొలిపాక కిరణ్ గుగులోతు రాములు కొండ శ్రీనివాస్ నర్మటి శ్రీరామ్ బొల్లిసుధాకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు సమన్యాయం అందించాలి

### MRPS మహిళా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి

కామరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 6 : అలాగే త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగ కులానికి చెందిన ఎమ్మెల్యేలకు ఇద్దరికీ అవకాశం కల్పించాలని ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా ఎబీసీడీ నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలని తెలంగాణ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ ఈరోజు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రము లో అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం నాయకులు సట్టిగారి లక్ష్మి,శామర్తి రాజు మాదిగ , బానపురం లావణ్య మాదిగ, ఎనగుర్తిపద్మ , కాస్తారి శైలేష్ మాదిగ, రామస్వామిమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

### ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు.. సిపిఎం డివిజన్ ఇంచార్జీ బండి రమేష్



పాలేరు,మార్చి 6 (వాయిస్ టుడే): రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి 15 నెలలు గడుస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని,సమస్యల సాధనకోసం పోరాటాలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో పద్మా రెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు 6 గారెంటీలు ఎక్కడ సరిగ్గా అమల్లో లేవని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేయాలని, ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యడల రానున్న కాలంలో నిరంతరం పోరాటాలు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజు (రాజశేఖర్),జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు,మూడు గన్యా నాయక్,తాళ్లూరి వెంకటేశ్వరరావు,పందిరి వీరారెడ్డి, శ్రీను,చిట్టూరి వెంకన్న, నరసింహారావు,నెల్లూరి వెంగళరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఓరియంటల్ స్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 6 : INDIAN DENTAL ASSOCIATION కామారెడ్డి శాఖ వారి ఆధ్వర్యంలో DENTIST DAY సందర్భంగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాలలో 10 మంది DENTAL దంత డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దంతాల (DENTAL) పరీక్షలు నిర్వహించారు వైద్య పరీక్షల అనంతరం మందులు అవసరం ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇట్టి DENTAL దంత వైద్య శిబిరంలో డాక్టర్ నిమ్మ అభిషేక్ రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ యండి సాజిద్, డాక్టర్ యండి సారా, డాక్టర్ నిమ్మ క్రాంతి, డాక్టర్ నాగరాజ్ యెల్లా, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మౌనిక మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మురళి రెడ్డి, BRS పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మినారాయణ మరియు పాఠశాల టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అసుపత్రిలో రక్తదాన శిబిరం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 3 : కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఉన్న వారి కోసం 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, ఛైర్మన్ రాజన్న, సెక్రటరీ రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్సు ఇన్స్పైర్ అవార్డు 2024 -25 కు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఎంపిక



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 6: సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న 9 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల మణుగూరు లోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మండల కేంద్రంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సెక్టార్–2 కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించే సైన్స్ ఇన్స్పైర్ అవార్డు 2024 –25 వ సంవత్సరంలో ఒక్కొక్క పాఠశాల నుండి ఒక్కొక్క విద్యార్థి సెలెక్ట్ చేయబడ్డారు దానికి గాను రాష్ట్ర ప్రభుత్వం చే ఇవ్వబడే 10000 రూపాయలు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టను తయారు చేసి వర్కింగ్ మోడల్ ను రాబోయే సంవత్సరంలో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు . దీనికి కృషి చేసిన సైన్స్ టీచర్లను ఆ పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయులను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు రాబోయే కాలంలో మిగతా సింగరేణి ఉన్నత పాఠశాలలు కూడా ఈ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు




## టి-సేఫ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి: పోలీస్ కళాబృందం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 6 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని CSI గ్రౌండ్లో వాహనాల సంతలో గురువారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు షీ టీం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ 1930. 108. 100. 181 నంబర్లను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి మహిళ తమ ఫోన్లో T-Safe యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ మహిళలకు చాలా అవసరమైందని కళా బృందం పోలీసులు తెలిపారు.

## రక్తానికి ప్రత్యామ్నాయ మార్గం లేదు...

### రక్తదానం ప్రాణదానంతో సమానమే..




కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 6 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో కావ్య (28) గర్భస్రావం కావడంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలున్న సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటివరకు కనుగొనలేకపోవడం జరిగిందని మానవత్వంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందన్నారు.రక్తదాత ప్రసాద్ కు జిల్లా రెడ్ క్రాస్ పక్షాన,ఐవిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

## హెచ్ఐవి పై కళాజాత ప్రదర్శన



కామరెడ్డి వాచ్ టుడే మార్చ్ 6 : దోమకొండ. దోమకొండ, ముత్యంపేటలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవీ, ఎయిడ్స్ పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఐవి వ్యాప్తి, నివారణ జాగ్రత్తలు గురించి కళాబృందం సభ్యులు తమ పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదగిరి, ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, లింకు వర్కర్ స్కీం సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్ బాలకిషన్, దోమకొండ మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బుర్రి రవికుమర్, డివిజన్ సభ్యులు కంది వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 6 : భద్రాచలం బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని గదులు, మరుగుదొడ్లు బట్టలు ఎండబెట్టుకునే స్థలాన్ని, వంటగదిని, పరిశీలించారు. రోజువారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు.వసతి గృహంలో గదుల డోర్లు, కిటికీలు, మరుగుదొడ్ల డోర్లు, మెయిన్ గేటు సరిగా లేకపోవటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని రిపేరు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతి గృహంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరాను ఆదేశించారు. వస్తి గృహంలో పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందిస్తున్నారా అని తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏరోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేసి వంట చేయాలని సూచించారు. వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బీసీ సంక్షేమాధికారి ఇందిరా వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



# మోటార్ పంపు కు మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురండి

### నగర మేయర్ గుండు సుధారాణి.. కేయూసీ ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : మోటార్ పంపు కు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి వెంటనే వినియోగం లోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు కాకతీయ ఫిల్టర్ బెడ్ (కే యు సి) ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఫిల్టర్ బెడ్ లో ఇటీవల దెబ్బతిన్న నీటి సరఫరా మోటార్ పంపు ను పరిశీలించి వినియోగం లోకి తీసుకురావడానికి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఫిల్టర్ బెడ్ యందు గత 3 రోజులుగా పని చేయకుండా ఉన్నా మోటార్ ను పరిశీలించి కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి నీటి కొరత రాకుండా ముందస్తు గా చర్యలు చేపట్టాలని ఎప్పటికపుడు యంత్రాల పని తీరును పరిశీలించాలని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి సూచనలు చేశారు.ఫిల్టర్ బెడ్ లో గల పురాతన నీటి పంపింగ్ స్టేషన్ ను మేయర్ పరిశీలించి ప్రస్తుతం పని తీరును అడిగి ఆమె తెలుసుకున్నారు.ఫిల్టర్ బెడ్ ఆవరణ లో వృథాగా ఉన్న పైప్ లను గమనించి అవసరమైన చోట పైప్ లైన్ ల ఏర్పాటు లో వాటిని వినియోగించాలని అధికారులకు సూచించారు.ఫిల్టర్ బెడ్ ఆవరణ లోగల రాణి రుద్రమ చిత్రం గల ప్రాంతం లో గులక రాళ్ళ ను ఆకర్షణీయం గా తీర్చిదిద్ది హార్టికల్చర్ వారి సహకారం తో ఆ ప్రాంతం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈలు మహేందర్, మాధవి లత, సంతోష్ బాబు, డి ఈ రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్,సరిత తదితరులు పాల్గొన్నారు.

## దంతవైద్యులను గౌరవించుకోవడం మన భాధ్యత

### ఆరోగ్యానికి దంతాలు కూడా ముఖ్యమని తెలిపిన ఎమ్మెల్యే

### 5k రన్ (వాల్కథాన్ )లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని




హనుమకొండ, వాయిస్ టుడే: మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి మరియు నోటి వ్యాధులను నివారించడానికి అవిశ్రాంతంగా పనిచేసే దంతవైద్యులు మరియు దంత నిపుణుల సహకారాన్ని ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా గౌరవించుకోవడం మన భాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గుర్తుచేశారు. మార్చి 6 జాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5%ఎ% రన్ (వోల్కాథాన్) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 6న జరుపుకునే జాతీయ దంతవైద్యుల దినోత్సవం, నోటి ఆరోగ్యం మరియు పరిశుభ్రత గురించి అవగాహనను గణనీయంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇది ప్రజలు క్రమం తప్పకుండా దంత తనిఖీలు మరియు బ్రషింగ్ మరియు ఫ్లాసింగ్తో సహా ముఖ్యమైన నోటి పరిశుభ్రత పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరంగల్ నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఇండియన్ డెంటిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీకి, సభ్యులకు, వైద్యులకు ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా కమిటీ, డాక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## అనూష, సతీష్‌లను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నేతలు

పాలేరు, మార్చి6 (వాయిస్ టుడే)నియోజకవర్గంలోని ముజ్జుగూడెం గ్రామానికి చెందిన గురువారం జరిగిన వివాహ వేడుకలో ఎన్టీఆర్ జిల్లా తిరుమలగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో సిరికొండ ప్రభాకర్, పారిజాతం దంపతుల కుమారులు,కోడలు సతీష్,అనూష నూతన వధూవరులను ఆశీర్వదించిన నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి,మాజీ నాచేపల్లి సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, నాయకులు మరికంటి రేణుబాబు,పాపినేని వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడే కూసుమంచిలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### హాజరుకానున్న మంత్రి పొంగులేటి



పాలేరు, మార్చి 6 (వాయిస్ టుడే ) కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడే (శుక్రవారం )ఉదయం 10.30గంటలకు జరిగే కూసుమంచి, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతారని క్యాంపు కార్యాలయ ఇన్ చారాజేర్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు...

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్6: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని వాటిపై రివ్వు మీటింగ్ తీసుకున్నారు. దరఖాస్తులు ఎన్ని ప్రాసెస్ చేయబడ్డాయి అడిగి అని తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్లో సందర్శించి ఎల్ ఆర్ ఎస్ లాగిన్ ను స్వయంగా పరిశీలించారు. ఇంటి పన్ను 100% వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్,టిపిఓ రాజేంద్రప్రసాద్,టి పి ఎస్ అశోక్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలం మరోసారి సర్వే

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : ఆజంజాహి మిల్లు భూముల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో మ్యుటేషన్ రద్దుచేయాలని కోరుతూ అలాగే డి డి సర్వే చేయాలని, కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కు బుధవారం నాడు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా గురువారం నాడు మరోసారి సర్వే జరిపేందుకు ఏ డి అధికారి దేవరాజ్ డి ఏ అధికారి భుజంగరావు, సర్వేయర్ సందీప్ సర్వే జరిపేందుకు రావడం జరిగింది. అందుబాటులో ఉన్నటువంటి ఆజంజహి కార్మిక భవన భూ పరిరక్షణ జేఏసీ ప్రతినిధులు అధికారులను కలసి వారితో మాట్లాడడం జరిగింది. కార్మికులకు అన్యాయం జరగకుండా నిజం నిర్భయంగా తెలుపాలని, కార్మికులు మరియు జె ఏ సి నాయకులు ఏ డి సర్వే వద్దు డి డి సర్వే చేయాలని కోరాగా తాము కలెక్టర్ ఆదేశాల పై సర్వే అధికారులు వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమములో గంగుల దయాకర్, ఆకెన వేంకటేశ్వర్లు, పెరుమాళ్ళ లక్ష్మణ్, డా. కొనతం కృష్ణ, ఇనుముల శ్రీనివాస్, ఆరేల్లి కృష్ణ, జన్ను రమేష్, కోమాకుల నాగరాజు, భాస్కర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## తొర్రూరులో పీఆర్టియూ టిఎస్ నాయకుల సంబరాలు

### ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి గెలుపుతో విజయోత్సవ ర్యాలీ



తొర్రూరు, మార్చి 6 వాయిస్ టుడే : నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ-టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో తోర్రూరు డివిజన్ కేంద్రంలో పీఆర్టీయూ-టీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంబరాలు జరుపుకు న్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడారు. ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది అన్నారు. పెండింగ్ డీఏలు, సీపీ ఎస్ రద్దు, ఆరోగ్యకార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలకు, కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మొదలగు సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తోర్రూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మరియు డివిజన్ లోని ఇతర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహారెడ్డి, జీ. శ్రీనివాస రెడ్డి, ఎర్ర పూర్ణ చందర్ ,సంజీవ గంగిశెట్టి రమేష్ కుమార్, వెలిదే సురేష్,గొడిశాల రఘు, పెరుమాండ్ల రమేష్ రాష్ట్ర బాధ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న,భూసాని సోమయ్య,యస్. ప్రభాకర్ రెడ్డి, రాం మోహన్ రెడ్డి,కొండం నర్సింహారెడ్డి, కొల్లూరు అశోక్,గునిగంటి శ్రీనివాస్,దర్గా హుస్సేన్, గుర్రం వెంకన్న, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరులో బిజెపి విజయోత్సవాలు

తొర్రూరు, మార్చి 6 వాయిస్ టుడే : తెలంగాణ లో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘనవిజయాన్ని పురస్కరించుకొని తొర్రూరు అర్బన్, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో తొర్రూరు విశ్రాంతి భవనం సెంటర్‌లో బాణసంచ కాల్చి డప్పులతో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షత వహించగా బిజెపి అసెంబ్లీ జిల్లా మండల నాయకులు పి శ్రీమాన్, కొలుపుల శంకర్ ,రచ్చ కుమార్ గట్టు రాంబాబు, అలిసేరి రవిబాబు ,మంగళ పల్లి యాకయ్య ,దేవరకొండ విష్ణు వర్ధన్, కొండ యాకన్న గౌడ్,గద్దల శేఖర్, చెన్నోజు విజయ్ కుమార్ ,గుండా సురేష్, గట్ల భరత్ , నూకల నవీన్ ,జలగం రవి, పప్పిశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, భాస్కర్ ,నర్కుటి చలపతి ,బానోత్ తేజస్, బండి శ్రీను ,మహేష్, ధరవత్ రాజశేఖర్ ,జగదీశ్, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్6: జగిత్యాల్ జిల్లా కోరుట్ల పట్టణంలోనీ గురువారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్ మాట్లాడుతూ............... కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించడానికి ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. కోరుట్ల కొత్త బస్టాండ్ జాతీయ రహదారిపై బిజెపి నాయకులు భారీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కేంద్రీయ నవోదయ విశ్వవిద్యాలయానికి వెంటనే భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు . ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను పునరుద్ధరించకుండా కమిటీల పేరిట కాలయాపన చేయడం సరికాదన్నారు. బి సి కులస్తుల రిజర్వేషన్లో అన్యమతస్తులను చేర్చడానికి రేవంత్ ప్రయత్నిస్తున్నాడని సీఎం ప్రయత్నల్ని తిప్పికోడతామన్నారు.




## ఎస్.ఆర్.ఎఫ్ అబ్దుల్ కలామ్ ఒలంపియాడ్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ

### విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

### ఎస్ ఆర్ ఎఫ్ సేవలను కొనియాడిన మంత్రి సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : ఎస్ ఆర్ ఎఫ్ అబ్దుల్ కలామ్ ఒలేంపియాడ్ ఫలితాలను మంత్రి కొండా సురేఖ గురువారం నాడు హైదరాబాదులోని ఆమె నివాసంలో వెల్లడించారు. ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని, ఈ సందర్భంగా విజేతలకు మంత్రి తన శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు ఒలంపియాడ్ పరీక్షలు భవిష్యత్తు పరీక్షలకు కొలమానంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ సెక్రటరీ తోట రాజు పాల్గొన్నారు.

## లండన్ లో సత్తా చాటిన తెలుగు తేజం

### యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలలో అంతర్జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక



(06 మార్చి2025 వాయిస్ టుడే న్యూస్) మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామానికి చెందిన ఎల్ ఐ సి ఏజెంట్ పోశాల శ్రీనివాస్ -మీనా దంపతుల ఏకైక కుమారుడు పోశాల గణేష్ లండన్ లోని టీ సాయిడ్ యూనివర్సిటీలో ఎం.ఎస్ చదువుతున్నాడు. యూనివర్సిటీలో 2025-2026 విద్యార్థుల ఎన్నికల్లో భాగంగా 22,000 మంది విద్యార్థులు ఉండగా అందులో ప్రెసిడెంట్ పదవి కోసం 20 మంది పోటీపడ్డారు. ఇందులో పోశాల గణేష్ తన ప్రత్యర్థి పై 400 ఓట్ల పై చిలుకు మెజార్టీతో గెలుపొందాడు. లండన్ లో తెలుగువాడి సత్తా చాటాడు. జిల్లాకు చెందిన పోశాల గణేష్ లండన్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఎంపిక కావడంపై మండల ప్రజలు జయపురం గ్రామస్తులు మరియు స్నేహితులు బంధువులు అభినందనలు తెలుపుతున్నారు.



## సిల్వర్ క్రౌన్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : నగరం లోని రంగశాయిపేట నాయుడు పంపు, తిమ్మాపూర్ క్రాస్ రోడ్ లో గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కూచన కవిత ఆధ్వర్యంలో గురువారం సైన్స్ ఫెయిర్ ఎక్స్పో ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామునూరు ఎసిపి తిరుపతి హాజరై విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్లను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎసిపి తిరుపతి మాట్లాడుతూ సైన్స్ లేనిది జీవితం లేదని, ఆధునిక ప్రపంచంలో మనిషి నెగ్గాలంటే సైన్స్ అవసరమని అన్నారు. ప్రిన్సిపాల్ కూచన కవిత మాట్లాడుతూ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న చంద్రశేఖర్ వెంకట రామన్ తను కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పరిశోధనా ఫలితాన్ని 1928 ఫిబ్రవరి 28న ధ్రువీకరించాడు. భారత ప్రభుత్వం 1987వ సంవత్సరము నుండి ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుతున్నదని తెలిపారు. సివి రామన్ తన మేధో శక్తితో ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపాడు అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థునీ విద్యార్థులకు జాతీయ సైన్స్ ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామా శోభారాణి, డైరెక్టర్ వడ్డిచెర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్6 : జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులతో వ్యాపారస్తులతో పసుపు క్రయ విక్రయాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు మార్కెట్ యాడ్లో ఆన్లైన్ కొనుగోలు చేసి లబ్ధి పొందాలని బయట దళారులను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూన గోవర్ధన్,జిల్లా మార్కెటింగ్ అధికారి డి ప్రకాష్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, వారి సిబ్బంది పాల్గొన్నారు..



## ఇంటర్మీడియట్ పరీక్షల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి

వాయిస్ టుడే మార్చ్ 6 మహబూబ్ నగర్ జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా ఎస్పీ డి. జానకి, బుధవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాట్లు, విద్యార్థుల రాకపోకలు, బహిరంగంగా సంచరించే వ్యక్తుల నియంత్రణ, అన్‌ఆథరైజ్డ్ ప్రవేశం తదితర అంశాలను ఆమె సమీక్షించారు.

**అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తు..**

విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, ఇతర నిషేధిత వస్తువులను పరీక్షా హాల్లోకి తీసుకురాకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.పరీక్షల సమయంలో మాస్ కాపీయింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలను నియమించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనిస్తూ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నాయి.విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు స్టాఫ్ రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసులను మోహరించారు.అవాంఛనీయ సంఘటనలు, గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) విధించనున్నట్లు తెలిపారు.పరీక్షల సందర్భంగా తల్లిదండ్రులు కేవలం పరీక్ష కేంద్రాల వరకు మాత్రమే రావాలని, అనవసరంగా కూర్చోవడం లేదా పరీక్ష కేంద్రాల వద్ద గుమిగూడడం చేయొద్దని ఎస్పీ సూచించారు. పరీక్షలు శాంతియుత వాతావరణంలో నిర్వహించే బాధ్యత పోలీస్ శాఖపై ఉంది. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నాం. ఎవరైనా అక్రమ ప్రయత్నాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, విద్యా శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారు ఈరోజు ఆరవ రోజు గోవర్ధనగిరి అవతారంలో దర్శనమిచ్చినాడు పూల మాలలతో అందంగా స్వామివారిని అలంకరించి ఈవో భాస్కరరావు అర్చకులు. యాదాద్రిష్యుని సింహ వాహనం పైన దర్శనం ఇవ్వబోతున్నాడు. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్నారు.

# మాడల్ విలేజిగా దేపల్లె అభివృద్ధికి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### దేపల్లి అభివృద్ధికి ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 6 : జడ్చర్ల నియోజకవర్గంలో నవాబ్ పేట మండల పరిధిలోని దేపల్లె గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంపిక చేసినందుకు తమ గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని తమ గ్రామం సంక్షేమం ,అభివృద్ధి వైపు అడుకులు వేస్తుంది అది గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ,బీటీ రోడ్డు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా పథకాలు అమలులో అంతరాయం లేకుండా సరైన సమయంలో పడటం వల్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని దేపల్లె సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం తన గ్రామంలో వీధుల్లోని సంబంధించిన పనులను సంబంధించి వాడవాడలా తిరుగుతూ ప్రజల సౌకర్యార్థంపై మాడల్ విలేజ్ గా ఎంపిక చేసినందుకు తమ గ్రామంలో అత్యధికంగా 100కు పైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల మంజూరుతో మహిళల కళ్ళలో ఆనందం కలుగుతుంది అని తెలిపారు.మాడల్ విలేజ్ చేసినందుకు తమ గ్రామ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేద ప్రజలకు గూడు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరుగులేదని మరోసారి నిరూపించారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కొల్లూరు గేట్ నుంచి భీమారం గ్రామం వరకు బీటి రోడ్డు ను నాలుగు కోట్ల 15 లక్షల రూపాయలతో మంజూరు చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి సౌకర్యార్థం 70 ఏళ్ల కల నెరవేర్చారని వారన్నారు .గత ప్రభుత్వాలు తమ గ్రామాన్ని అభివృద్ధికిఆమడ దూరంలో ఉంచారని సంక్షేమంలో దూరంగా ఉన్నారని గత 30 ఏళ్ల కాలంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు భవనాలు నిర్మాణం తప్ప గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ గ్రామానికి చేసిందేమీ లేదని అన్నారు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 30 లక్షలకు పైగా నిధులు కేటాయించి గ్రామాన్ని సురక్షితంగా పరిశుభ్రమైన గ్రామంగా మురికి కాలువ లేకుండా అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేసి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్యుత్ సౌకర్యాలు అంతరాయం ఉండడంతో సంబంధించిన అధికారులను కలిసి పాడైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త 40 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి రెండు ట్రాన్స్ఫార్లను మంజూరు చేయించి విద్యుత్ వెలుగులకు అంతరాయం లేకుండా చేయడం జరిగిందని అన్నారు.గడిచిన సంవత్సరం పాటు ఇంత అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలను అమలులో భాగంగా తమ గ్రామానికి ప్రత్యేక చొరవ తీసుకుని దేపల్లి గ్రామానికి పెద్దపీట వేస్తూ కోట్ల రూపాయల అంచనాలతో అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మాజీ డిసిసి అధికార ప్రతినిధి దృశ్యంత్ రెడ్డికి తమ గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సంక్షేమ పథకాలైన రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలు, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ,ఉచిత విద్యుత్ సరఫరా రుణమాఫీ తమ గ్రామానికి సరైన సమయంలో పడటం పడడంతో ప్రజలు అనందోత్సాహాలతో ఉన్నారని అన్నారు.



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్**

**– మాజీ సర్పంచ్ రాములు.**

మా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ చెరువుతోనే దేపల్లి గ్రామాన్ని మాలిడ్ మోడల్ విలేజ్ గా ప్రకటించి అభివృద్ధి పథంలో నిలుపుతున్నారు వెంకటేష్ గౌడ్ గ్రామానికి చేసిన సేవలు చాలా ఉన్నాయి తన సొంతంగా ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ గ్రామంలో అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి దుష్యంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు .

మా గ్రామానికి టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంలో వెనుకడుగు వేశారని గత పాలకులు ఉత్తమ గ్రామాన్ని పట్టించుకోలేదని ఎమ్మెల్యే నిరుద్ రెడ్డి మాజీ డిసిసి అధికార ప్రతినిధి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తమ గ్రామం మాడల్ విలేజ్ గా ఎంపిక కావడం సంతోషం మోడల్ విలేజ్ గా ఎంపికైన అందుకు తమ గ్రామం అభివృద్ధికి ముందుకు జరుగుతుందని ఇక మునుముందు మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

**– షఫి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు.**

మా గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేక కొల్లూరు నుంచి మా గ్రామానికి రావాలంటే చాలా ఇబ్బందులు పడే వాళ్ళం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చెరువుతో నాలుగు కోట్ల 15 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మా గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా ఎంపిక చేయడం హర్షణీయం



**– విశ్వనాథ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

## మారుమూలపల్లెకు బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి పొన్న ప్రభాకర్ కు కృతజ్ఞతలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 7 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని మోత్కపల్లి పెద్ద తండా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్న ప్రభాకర్ తండావాసులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్ మంత్రినిసంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి పొన్న ప్రభాకర్ ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి పెద్ద తండాగ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించారు దీంతో గ్రామ ప్రజలు విద్యార్థులు మహిళలు మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకొని కృషిచేసిన రాంబాబు నాయక్ కు మరియు తిరుపతి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా వీరు గ్రామానికి ఇంకా అనేక సేవలు అందించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్ టి సి డి ఎం కాంగ్రెస్ నాయకులు గుగులోతురాంబాబు నాయక్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 16న నియోజకవర్గంలో సీఎం పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**శాఖల వారీగా సంబంధిత పనులను వేగవంతం చేయాలి**

**సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి సహకరించాలి**

**అభివృద్ధి పనులకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



హనుమకొండ, వాయిస్ టుడే: ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దాదాపు 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దాదాపు 800 కోట్ల రూపాయలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ డివిజన్ కార్యాలయం, 5 సబ్ స్టేషన్లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు, ఆయిల్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, బంజారా భవన్, ఐటీడీఏ రోడ్ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని.. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ తక్షణం ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. వీటితో పాటు మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడానికి మొట్టమొదటిసారిగా పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జఫర్గడ్ రోడ్ లోని ఫ్లై ఓవర్ కలరింగ్, రైల్వే అండర్ పాస్ రోడ్డు మరమ్మతు పనులు, అంబేద్కర్ సర్కిల్ సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. అలాగే తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించి ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఓ వసంత, డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న యాదగిరిగుట్టలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పరీక్షా కేంద్రం ను యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు ఈరోజు పరీక్షకి ఎంతమంది హాజరయ్యారు పరీక్షా కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా జరపాలని పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు తాగునీటి అన్ని వసతుల గురించి పరీక్షా కేంద్రం సీఎస్ బలరాం సార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం సిఎస్ బలరాం సార్ ఈరోజు పరీక్షకు 190 మంది హాజరయ్యారని 03 గైర్హాజరు అయ్యారని పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు.

